VISALAANDHRA Phone 6378

ఉదయం

Regd No. H. 203

విశాలాంధ్ర

702423

సంపుటి 16, సంచిక 213 | విజయవాడ 26—10—1966 బుధవారం | [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు. 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

గ్రామ్స్: "పార్శిల్" టెలిఫోన్ { ఆఫీసు: 199 బస్తీలు: 666

భారత్ మోటారు పార్శిల్ సర్వీసు (రిజిస్టర్డ్)
H. O. రాజమండ్రి
ఆంధ్రప్రదేశ్ రాజధాని - హైదరాబాదు, జైపూరు (బరిస్సా) లలో మా సర్వీసు బుకింగ్ మరియు డెలివరీ ఆఫీసులను
నేటినుండి ప్రారంభించుచున్నామని తెలుపుటకు సంతోషించుచున్నాము.
ఈ సంస్థ "ఇండియన్ బ్యాంక్సు అసోసియేషన్" వారిచే అప్రూవ్ చేయబడినది.

నిండు గర్భిణులు, పసిపాపలపైన అమెరికా మారణహోమం

ఉత్తరవియత్నామ్‌లో జాన్సన్ ప్రభుత్వం సాగిస్తున్న పరమకిరాతకవిమానదాడులపరాకాష్ఠ

హిట్లరు రాక్షసమూకల అత్యాచారాలను మించిపోతున్నవని హానోయ్ ఖండన

హాంగ్‌కాంగ్, అక్టోబరు 25

అమెరికా యుద్ధ విమానాలు ఉత్తర వియత్నాంలోని ఒక హైస్కూలుపై బాంబులు వేసి, 40 మందిని పొట్ట పెట్టుకున్నాయి వీరిలో 13 - 16 సంవత్సరాల మధ్య వయస్సుగల 30 మంది విద్యార్థులు, ఒక పాఠశాల ఉపాధ్యాయినీ, ఇద్దరు నిండు గర్భిణీ స్త్రీలూ వున్నారు.

గతంలో హిట్లర్ ఫాసిస్టు కిరాతక మూకలు జరిపిన అత్యాచారాలకంటేఈనేరం అతి కిరాతకమైనదని ఉత్తర వియత్నాం విదేశాంగమంత్రిత్వశాఖ ప్రకటించింది.

ఆరు అమెరికా యుద్ధవిమానాలు ఈనెల 21 న థైబిన్ రాష్ట్రంలో టుయ్ ఎన్ జిల్లాలోని టుయ్‌దాన్ జూనియర్ హైస్కూలుపై దాడిచేసి బాంబులవర్షం కురిపించాయి. ఫలితంగా 40 మంది మరణించారు. ఆ పాఠశాల, దానిసమీపంలోని గృహాలన్నీ నేలమట్టమయ్యాయి.

వియత్నాం యుద్ధంలో ప్రతి ఆరు నెలల్లో 5 వేల మంది పౌరుల మృతి

వియత్నాం యుద్ధంలో సైనికుల కంటే పౌరులే ఎక్కువగా మరణిస్తున్నారనీ, ప్రతి ఆరు మాసాలకూ 5 వేల మంది పౌరులు తనిపోతున్నారనీ అమెరికా వర్సిటీ ప్రతినిధి డా॥ పేన్‌హాల్ నేడు న్యూయార్కులో ప్రకటించారు.

ప్రొటెస్టెంట్ ఫారిన్‌బిల్ ఆర్గనైజేషన్ తరపున ఈయన యిటీవల ఆరు వారాల పాటు వియత్నాంలో పర్యటించారు.

వియత్నాం సంఘర్షణ ప్రారంభమైనప్పటి మొదలు ఇప్పటివరకూ వియత్నాంలో 5566 మంది అమెరికన్ సైనికులు వధింపబడినట్లు తాజా అధికార వర్తమానం తెలుపుతున్నది.

బాంబు దాడుల్లో సైనికులకంటె పౌరులే ఎక్కువగా మరణిస్తున్నారనీ, సైగాన్‌లోని సైనిక ఆస్పత్రిలో గాయపడి వున్న ప్రతి సైనికునికీ, దామాషాన 10 మంది పౌరులు గాయపడి వున్నట్లు తాను లెక్కించానని ఆయన చెప్పాడు.

అమెరికా మెరైన్ సైనికుల దాడులు

దానాంగ్ విమానాశ్రయానికి నైరుతిగా గల పర్వత పాద ప్రాంతాలలో 200 మంది వియత్కాంగ్ గెరిల్లాలతో అమెరికా మెరైన్ సైనికులు తలపడ్డారు. ఈ దాడులలో 25 మంది గెరిల్లాలను తాము చంపినట్లు వారు చెప్పుకొంటున్నారు.

ఈ విమానాశ్రయానికి 30మైళ్ళదూరంలో గెరిల్లాల ఏరివేతకంటూ దాడి ప్రారంభించిన అమెరికా మెరైన్ సైనికులతో వియత్కాంగ్ గెరిల్లాలు తలపడి భీషణపోరాటం సాగించారు.

రెడ్‌గార్డుల్లో ముసలం

మావోను విమర్శిస్తూ పోస్టర్ల ప్రత్యక్షం

టోక్యో, అక్టోబరు 25

చైనా రెడ్‌గార్డుల్లో సంఘర్షణలు, వైరుధ్యాలు, వైమనస్యాలు ఉత్పన్నమై రెడ్‌గార్డు ఉద్యమంలో ముసలం పుట్టడం ప్రారంభమైందని జపాన్ దినపత్రిక 'అసాహీ' పెకింగ్‌లోని తన విలేకరి పంపిన సమాచారాన్ని నిన్న ప్రకటించింది.

అనేక పాఠశాలల్లో రెడ్‌గార్డులు పరస్పర వైరుధ్యాలగల రెండు మూలాలుగా ఆవిర్భవించిన పోరణి స్పష్టంగా కనిపిస్తున్నదని, వీరు రివిజనిస్టులనీ, పెట్టుబడిదారీ పోరణి కలిగిన వారనీ పరస్పరం తమలో తాము గుద్దులాడుకుంటున్నారనీ ఈ పత్రిక తెలిపింది.

ఈ రెడ్‌గార్డు ఉద్యమానికి సక్రమమైన నాయకత్వం లేకపోవడం మూలంగానే రెడ్‌గార్డుల్లో ముసలం పుట్టిందని ఈ పత్రిక విలేకరి వ్రాస్తున్నారు.

ప్రస్తుతమున్న రెడ్‌గార్డుల సంస్థను రద్దు చేస్తూ నూతనమైన రెడ్‌గార్డు సంస్థను నిర్మించాలని పెకింగ్‌లోని మెకానికల్ స్కూలు, రైల్వే స్కూలు రెడ్‌గార్డులు డిమాండ్ చేస్తున్నారు.

మావో పైనే రెడ్‌గార్డుల విమర్శ

ఈ రెడ్‌గార్డు ఉద్యమపితా అయిన మావో సేటుంగ్ పైనే రెడ్‌గార్డులు విమర్శలు సాగించారని నిన్న పెకింగ్‌లో అధికారయుతంగా విడుదల చేసిన వార్తలు తెలుపుతున్నాయి.

రెడ్‌గార్డులు మావోను సైతం విమర్శిస్తున్నారనీ, చైనాలోని ఏఒక్కరూ ఈరెడ్‌గార్డుల దారిముండితప్పుచూలేకపోయినారనీ, సుప్రసిద్ధపాత్రికేయురాలు శ్రీమతి అన్నా లూయీ స్ట్రాంగ్ సంపుటీకరించిన "చైనా లేఖ" తెలుపుతూవుంది. ఈ ఉద్యమ సందర్భంలో మావోభావం, రచనల ప్రచారం అధ్యయనం అత్యున్నతస్థాయికి వెళ్ళిందని ఈ లేఖలో ఆమె తెలిపారు.

రేపు కార్మికులకు రెండవదఫా తాత్కాలిక భృతి

పేజ్‌బోర్డు సిఫారసును కేంద్ర ప్రభుత్వం ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబరు 25

పోస్టు, తార్ వర్కర్లకు రెండవ దఫా తాత్కాలిక భృతి యివ్వాలనే పేజ్ బోర్డు సిఫారసును కేంద్ర ప్రభుత్వం ఆమోదించి నెలకు రు. 4 చొప్పున పనివారి వేతనాలను పెంచడానికి నిశ్చయించిందని నేడొక అధికార ప్రకటన తెలుపుతోంది

మొదటి దఫా సిఫారసులో పేర్కొనబడిన నిబంధనలకు లోబడి అన్ని రకాల పనివారలకు ఆగస్టు 1వ తేదీ నుంచి లెక్కగట్టి ఈ భృతిని చెల్లించాలని పేజ్‌బోర్డు సిఫారసు చేసింది.

సాధ్యమయినంత త్వరగా ఈ సిఫారసును అమలు జరపవలసిందిగా కేంద్ర ప్రభుత్వం పోస్టుట్రస్టులకు ఆదేశాలు పంపింది.

కామరాజ్ గారడి



సేలంలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం ఖాయమని కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్ ప్రకటించారు —వార్త

రాజధానిలో సూపర్ బజార్

నవంబరులో ప్రారంభమయ్యే సూచన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, అక్టోబరు 25

నవంబరు మాసం మధ్యలో రాజధాని నగరంలో సూపర్ బజారు వెలసే సూచనలు కన్పిస్తున్నాయి.

నాంపల్లి స్టేషన్‌రోడ్డులో, బహుశా ఇది ఏర్పాటవుతుంది.

రెవిన్యూబోర్డుకు చెందిన ఎక్సైజ్ విభాగం కార్యాలయంవున్న భవనంలో దీనిని ఏర్పాటు చేస్తారు.

ఎక్సైజ్, మద్యనిషేధ శాఖవారు తమ కార్యాలయాలను అక్కడినుంచి ఇంకా మార్చకపోయినా, సూపర్ బజార్‌కు అవసరమయిన ఏర్పాట్లు ఒక ప్రక్కన జరుగుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన భవన నిర్మాణ నిపుణుడు శ్రీ ఆర్. డి. రఘుకుల్ ఆజమాయిషీక్రింద పని జరుగుతున్నది.

వెయ్యి అడుగుల వైశాల్యంగల మరో నాలు అంతస్థుల్ని, ప్రస్తుతంవున్న భవనం మీద నిర్మించబోతున్నారు.

ఎగ్జిబిషను గ్రౌండ్సులో ఒక గిడ్డంగిని సరుకుల నిల్వల కోసం తీసుకున్నారు.

ఈ స్టోర్సులో ఒకభాగంగానే క్యాంటీన్ ఒకటి ఏర్పాటవుతుంది.

పూర్తి వ్యాపార సరళిలో స్టోర్సు నిర్వహణ జరుగుతుందని ప్రభుత్వ వర్గాలవారన్నారు.

ఎన్నికల తర్వాత రాష్ట్రంలో నాయకత్వ సమస్య

అధిష్ఠానవర్గం ఎటువంటి నిర్ణయం చేయలేదని శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 25

1967 జనరల్ ఎన్నికల అనంతరం ఆంధ్రప్రదేశ్ నాయకత్వం గురించి కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర మంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ పత్రికలవారితో అన్నారు.

ఎన్నికల అనంతరం రాష్ట్ర నాయకులు ఎవరనే విషయమై కామరాజ్, ఇందిరా గాంధీలు ఒక నిర్ణయానికి వచ్చినట్లున్నదని ఒక విలేకరి అన్నమీదట, సంజీవరెడ్డి జవాబుచెప్తూ "అలా చేస్తారని నేననుకోవటంలేదు. చేసిపుంటారనీనాపించటంలేదు. అటువంటి వూహాలు పూర్తిగా పొరబాటు" అని అన్నారు.

ఇంతవరకు ఎన్నికల తర్వాత రాష్ట్ర నాయకత్వ సమస్య గురించీ అధిష్ఠానవర్గం చర్చించనేలేదని ఆయన తెల్పారు.

కాంగ్రెస్ టిక్కెట్ కోసం రాష్ట్ర కాంగ్రెస్ కమిటీకి ఎందుకు మీరు ధరఖాస్తు పెట్టలేదని అడిగిన ప్రశ్నకు జవాబు చెప్తూ 'వివాదంలోకి దిగదలచకపోవటమే' అందుకు కారణమని అన్నారు.

కేంద్ర ఎన్నికల కమిటీ నవంబరు 8 నుండి సమావేశం అవుతుందని, నవంబరు ఆఖరుకోగా అభ్యర్థుల నిర్ణయం పూర్తి అవుతుందని చెప్పారు.

ఇటీవల జరిగిన సమావేశంలో బెంగాల్ అభ్యర్థుల జాబితాను ఆమోదించడం జరిగిందని అన్నారు. బెంగాల్ అభ్యర్థులను రాష్ట్ర ఎన్నికల కమిటీ ఏకగ్రీవంగా సిఫారసు చేసిందనీ, కేంద్ర కమిటీ కూడా ఏకగ్రీవంగా ఆమోదించిందనీ తెలిపారు.

జిల్లా స్థాయిల్లో కాంగ్రెస్‌లోని ఇరువర్గాలు చెరొక జాబితాను సిఫారసు చేస్తున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లగా, జిల్లా, రాష్ట్ర సంఘాలు చేసేది కేవలం సిఫారసేనని, తుది నిర్ణయం కేంద్ర సంఘానిదేనని అన్నారు.

కాంగ్రెస్‌లో చీలికలు జిల్లా స్థాయిలోనే గాక, నియోజకవర్గాల స్థాయిలోకి కూడా పోయాయని, అభ్యర్థుల నిర్ణయం బాలా కష్టమయిన పనిని చెప్పారు.

సీతాకాలపార్లమెంటుసమావేశం ముగిసుదుతోపే రాష్ట్రానికి వచ్చి ఎన్నికల పనిలో పాల్గొంటానని ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు. కాంగ్రెస్‌లో ఐక్యతకోసం చేయగల యత్నం మంచా చేస్తానని అన్నారు.

ఇందిరాగాంధి నాజర్‌ల మధ్య జనాంతిక చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 25

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ఈజిప్టు అధ్యక్షులు నాజర్‌లు యీ రోజు సాయంత్రం 5 గంటలనుండి రాష్ట్రపతి భవన్‌లో జనాంతిక చర్చలు ప్రారంభించారు.

ఇరువురుమధ్యా మరెవ్వరు ఈ చర్చలలో పాల్గొనటంలేదు.

హరియానా గవర్నర్‌గా ధర్మవీర నియామకం

న్యూఢిల్లీ, అక్టోబరు 25

పంజాబ్ గవర్నర్ శ్రీ ధర్మవీర్‌ను హరియానా గవర్నర్‌గా కూడా రాష్ట్రపతి నియమించారు. నవంబరు 1 నుండి ఈ నియమకం ఉత్తర్వు అమలులోకి వస్తుంది.

ఆయన అన్నారు.

ప్రొఫెసరు రఫీక్షుద్దీన్‌ఖాన్, ప్రొఫెసరు గౌతమ్ మాథుర్‌లు. యూనివర్సిటీ పరిపాలనా వ్యవహారాలపనిని" తాము బహిష్కరిస్తామని చెప్పారు.

సామూహికరాజీనామాలు యిస్తే మంచిదని కొందరు సూచించారు.

మళ్ళీ తిరిగి జరిగే సర్వసభ్య సమావేశంలో కార్యాచరణ విషయమై తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించుకున్నారు.

వచ్చే జూన్ కయినా సాగర్ క్రింద 6 లక్షల ఎకరాలకు నీరు రాదా?

జర్మన్ నిపుణులు అమర్చిన డైవర్షన్ టన్నెల్ ఫ్లడ్ గేట్లు పనిచేయని దుష్ఫలితం

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, అక్టోబరు 25

నాగార్జునసాగర్ ప్రాజెక్టువద్ద జర్మనీ నిపుణులచే తయారు చేయబడ్డ ఫ్లడ్‌గేట్లు పనిచేయకుండా పోయినందున వచ్చే జూన్ నాటికయినా ఈ ప్రాజెక్టుక్రింద ప్రభుత్వం చెప్పిన 5 79 లక్షల ఎకరాలకు నీరుఅందే సూచన కనుపించటం లేదు.

ఫ్లడ్‌గేటు పడకపోవటంవల్ల రోజుకి 30 క్రిందకు పోతున్నది. సాగర్ కుడి, ఎడమ వేల మెయిన్ కెనాల్సులనీరు రిజర్వాయరులోనుంచి కొల్లాయగుండా రోజు ప్రవహించే నీరు ఎంత వుంటుందో, ఈ ఫ్లడ్ గేటుగుండా అనవసరంగా సముద్రం పాలయ్యే నీరు అంతవుంటుంది.

300 అడుగుల ఎత్తున సాగర్ డైవర్షన్ కాలువవున్నది. నీటిమట్టం 410 అడుగులు చేరగానే డైవర్షన్ టన్నెల్స్ గేట్లు దించాలని సాగర్ అధికారులు నిర్ణయించుకున్నారు. ఈ గేట్లను జర్మనీ దేశస్తులు తయారు చేసి అమర్చారు.

గత జూలై 24వ తేదీకి నీటి మట్టం 412 అడుగులకి పెరిగింది. అప్పుడు గేటు దించాలని అధికారులు యత్నించారు. కాని వారి యత్నం విఫలమయ్యింది. ఫలితంగా డైవర్షన్ టన్నెల్ గుండా రిజర్వాయరులోని నీరు నిరాటంకంగా క్రిందికి పోతున్నది.

పెంటనేగనుక టన్నెల్ గేట్లను మూయకపోతే వచ్చేసంవత్సరానికి అయినా సాగర్ క్రింద 5.79 లక్షల ఎకరాలకు నీరు అందటం సాధ్యపడదు.

గత నెలలోనే 5.79 లక్షల ఎకరాలకు నీరువదులుతామని ప్రకటన వెలువడింది గాని, రిజర్వాయరు నీటిమట్టం దాగా పడిపోయినందున ఆ పని సాధ్యం కాలేదు.

ఉస్మానియా వైస్-ఛాన్సలర్ పదవీ సమస్య

ఎవరూ తాత్కాలిక పదవికి సమ్మతించరాదని అధ్యాపక సంఘం అధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాదు, అక్టోబరు 24

ఉస్మానియా విశ్వవిద్యాలయం తాత్కాలిక వైస్-ఛాన్సలర్ పదవీ స్వీకరణకు ఎవరూ అంగీకరింపవలదని, యూనివర్సిటీ అధ్యాపకుల అసోసియేషన్ అధ్యక్షుడు ప్రొఫెసర్ సత్యనారాయణ యీ రోజు విజ్ఞప్తి చేశారు.

విశ్వవిద్యాలయం స్వయం ప్రతిపత్తి సాధనకై చేబట్టవలసిన కార్యక్రమం గురించి చర్చించడానికి జరిగిన విశ్వవిద్యాలయం అధ్యాపకుల సమావేశానికి శ్రీ సత్యనారాయణ అధ్యక్షత వహిస్తూ విశ్వవిద్యాలయంలో యథాతథ పరిస్థితిని కొనసాగించవలసిందిగా రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వైస్‌ఛాన్సలర్ డి. యస్. రెడ్డిపై హైకోర్టులో రాష్ట్రప్రభుత్వం గెలిచినందున ఈ విషయంలో ప్రతిష్ఠాసమస్య అంటూ ఏమీ లేదని ఆయన అన్నారు.

సర్వసభ్య సమావేశం 2½ గంటలపాటు జరిగింది. తీవ్రంగా చర్చలు జరిగాయి. నిర్దిష్ట నిర్ణయం ఏమీలేకుండానే సమావేశం వాయిదాపడింది.

ప్రస్తుత వైస్-ఛాన్సలర్‌కు పదవీకుండి బదలాయించగా తొలగిస్తే తన ఉద్యోగానికి రాజీనామా చేస్తానని మైనింగ్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు అధిపతి శ్రీ కె. వి. సుబ్రహ్మణ్యం ప్రకటించారు. అధ్యాపక సంఘంలోని సభ్యులందరూ అడేపని చేస్తే బాగుంటుందని తమ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ధరను బట్టిమాస్తే క్వింటాల్ బియ్యానికి రు 52 ధర అవుతుంది.

కాని మిల్లర్లు క్వింటాల్ బియ్యాన్ని రు. 79 అమ్ముతున్నారు. అంటే ప్రతి క్వింటాల్ బియ్యానికి రు. 27 లాభం మిగులుతున్నది. అయితే యింకురోగవాణాఖర్చులు వగైరా వుండేమాట వాస్తవమే. ఎన్ని ఖర్చులు పోనూ ఇంతలాభాన్ని మిల్లర్లకు వదలటం ఏరకంగానూ సమంజసం కాదు.

మిల్లర్లు యింతపెద్ద లాభాలు వదలి, వినియయదార్లను ఆ భారం మోయమనటం ఏమి న్యాయం? ఆహారకార్పొరేషన్ చేతగాని తనానికి బాధ్యత ప్రజలదా?

మిల్లర్లకు అధిక లాభాలు కట్టబెడుతుంటేనూ, అధికార నిరంకుశత్వంవల్ల, అనేక విధాల కార్పొరేషన్‌కు ఖర్చులు పెరిగితేనూ ఆ భారాన్ని మోయటానికి ప్రజలు సిద్ధంగా నిర్ణయించుకోలేదు. ప్రజల జీవితాలతో చెలగాటం ఆడితే సహించి వూరుకోవటం కల్ల.

ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని ప్రజలు కోరుతున్నది

సికింద్రాబాద్ డివిజన్లో కొన్ని రైళ్ళ తాత్కాలిక రద్దు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, అక్టోబరు 25

మౌలా అలీ ట్రాన్సిస్‌మెంట్ మీటర్‌గేజ్ మార్షలింగ్ యార్డులో కొన్ని నిర్మాణపనుల నిర్వహణ కారణంగా సికింద్రాబాద్ - పాలకనుమ, సికింద్రాబాద్ - బోలారమ్, మర్డ్ రైళ్ళరాకపోకలు నవంబరు 1 వ తేదీనుండి నిలిపివేయ బడతాయి. 12 రోజుల వరకు ఈపరిస్థితి కొనసాగుతుంది.

ఈ కాలంలో సికింద్రాబాద్-హైదరాబాద్ శివార్లలోనడిచే రైళ్ళ రాకపోకల వేళలు కూడా మారతాయి. ఆ వివరాలు స్టేషన్లలో తెలుసుకోవచ్చు.

సికింద్రాబాద్- గోదావరి వారీ ఎక్స్‌ప్రెస్ బండికూడా ఈకాలంలోవుండదు.

సుబాంద్రియోకు జీవితఖైదు

సైనిక న్యాయస్థానం తీర్పు?

జకార్తా, అక్టోబరు 25

ఇండోనేషియా మాజీ విదేశాంగమంత్రి డాక్టర్ సుబాంద్రియోకు ఈ రోజు రాత్రి సైనిక న్యాయస్థానం యావజ్జీవ జైలు శిక్ష విధిస్తుందని రాయిటర్ విలేకరి తెలుపుతున్నారు.

"సుకర్నో ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కుట్ర పన్నినందుకు" సుబాంద్రియోకు మరణశిక్ష విధించాలని ప్రాసిక్యూటర్ డిమాండ్ చేశారు.

గత బుధవారంతో సుబాంద్రియోపై సైనిక న్యాయస్థానం విచారణపూర్తయ్యింది. తనపై చేసిన ఆరోపణలు యదార్థంకావని తుదిసారిగా యిచ్చిన 45 నిమిషాల వాగ్మూలంలో సుబాంద్రియో సైనిక న్యాయస్థానానికి స్పష్టం చేశారు.

తన పదవీకాలంలో మానవనహజమయిన కొన్ని పొరపాట్లుచేశానని సుహార్తో ప్రభుత్వమయినా, ఎటువంటిపొరపాట్లు చేయకుండా దేశాన్ని పరిపాలించలేదని పేర్కొన్నారు.

ఇండోనేషియా మాజీ విదేశాంగ మంత్రి ఉసూర్‌ధనీ విచారణ నవంబరు 15 నుండి ప్రారంభమవుతుంది.

ఉసూర్‌ధనే ప్రస్తుతంపెకింగ్‌లో ఉన్నారు

అక్టోబరు తొమ్మిదులో సుకర్నోకు పాత్ర వున్నదని మాజీ విదేశాంగ మంత్రి సుబాంద్రియో కోర్టులోనూ చెప్పవచ్చునని జకార్తాలో పరిశీలకులు వ్యాఖ్యానించారు.

సుకర్నో పతనానికి ప్రధాన కారణమైన సంఘటన అధ్యక్షుని జకార్తా విద్యార్థులు యీరోజు నగరంలో ప్రదర్శనలు జరిపి సంఘటన ప్రధాన వాస్తవోత్సవాన్ని జరిపారు.

సుకర్నో రాజీనామా చేయాలని యిప్పుడీ సంఘటన కొత్తగా డిమాండ్ ప్రారంభించింది.

ఆరు శాసనసభా స్థానాలకు నెల్లూరుజిల్లాలో కమ్యూనిస్టు పార్టీ పోటీ: కావలి పార్లమెంటు సీటుకుకూడా పోటీ చేయాలని నిర్ణయం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, అక్టోబరు 25

జిల్లాలో 5 లేక 6 శాసనసభ స్థానాలకు, కావలి పార్లమెంటు స్థానానికి పార్టీ అభ్యర్థుల్ని పోటీ పెట్టాలని, నెల్లూరుజిల్లా కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించింది.

ఈ నెల 9వ తేదీన దక్షిణ నెల్లూరు జిల్లాకమ్యూనిస్టు సమితి సమావేశం నెల్లూరు పట్టణంలో జరిగింది. రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యుడు శ్రీజి. ఎల్లమందారెడ్డి కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యారు.

ఉత్తర నెల్లూరుజిల్లా సమితి సమావేశం 17, 18 తేదీలలో కమిటీలో జరిగింది. శ్రీయుతులు తమ్మారెడ్డి సత్యనారాయణ, జి. ఎల్లమందారెడ్డి ఈ సమావేశానికి హాజరయ్యారు.

రెండు సమావేశాలలోనూ రానున్న జనరల్ ఎన్నికలగురించి, ఆంధ్రా ఎండ్ గురించి ప్రధానంగా చర్చలు జరిగాయి.

జిల్లాలోని అన్ని మధ్య పట్టణాలలోను 'బంద్'ను ప్రాతిపదికగా చేయాలని నిర్ణయించారు.

టిటో ప్రయాణం

న్యూఢిల్లీ, అక్టోబరు 25

యుగోస్లావియా అధ్యక్షుడు టిటో ఢిల్లీలో నాలుగురోజులపాటు జరిగిన అలీన రాజ్యత్రయ సభలో పాల్గొన్న పిదప నేడిక్కడనుండి బయలుదేరి వెళ్ళారు. ఆయనతోపాటు ఆయన సతీమణి, అధికార ప్రతినిధులు సభ్యులూ ఉన్నారు. బక్స్ ఆరన్ రిపబ్లిక్ అధ్యక్షులు నాజర్, భారత రాష్ట్రపతి రాధాకృష్ణ ప్రధాన మంత్రిశ్రీమతిఇందిరాగాంధీప్రభృతులువిమానాశ్రయంలో మార్షల్ టిటోకు వీడ్కోలు నిచ్చారు.

జంటనగరాల ప్రజల్ని మోసగించడానికి మిల్లర్లయత్నం

హైదరాబాద్, అక్టోబరు 25

అమ్మకపుబియ్యాన్ని కిలో 1 కి 67 పైసలకే అమ్మాలనే కోర్టు సాధనను జంటనగరాల ప్రజాసేవకు సమీకృతం అవుతున్న విషయాన్ని గమనించిన స్వార్థపరశక్తులు, మిల్లర్ల ప్రజల్ని పక్కదారిపట్టించి, గందరగోళపరచి అధిక ధరల వ్యతిరేక ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయటానికి యత్నిస్తున్నారని జంటనగరాల ట్రేడ్ యూనియన్ సమన్వయ కమిటీ కన్వీనర్ శ్రీ అడ్వోకేట్ రాజు నేడొక పత్రికా ప్రకటనలో తెల్పారు.

అమ్మకపు బియ్యాన్ని కిలో 67 పైసలకు అమ్మిండరబోతే, అలాగే మిగతా రకాల బియ్యం ధరలను తగ్గించి అమ్మే ఏర్పాట్లు చేయకపోతే, అక్టోబరు 27వ తేదీ నుంచి రాష్ట్ర సచివాలయం ముందు కార్మిక నాయకులు శ్రీ పద్మం మోహనుద్దీన్ పరిపాలనా నిరాహారదీక్షను పునఃప్రారంభించాలని ఇటీవల జరిగిన జంటనగరాల కార్మికసంఘాలసమన్వయ తీర్మానించింది.

ప్రజలు సమీకృతం కావటం ప్రారంభించేసరికి, ప్రజావ్యతిరేకమైన విచ్ఛిన్నం చేసేందుకు మిల్లర్లు అబద్ధాలతోనిండిన ప్రకటనలు చేస్తూ ప్రజల్ని మోసపుచ్చడానికి యత్నిస్తున్నారని అడ్వోకేట్ రాజు అన్నారు.

రైతులు గుట్టుదాటుమయ్యే ధరపుంజాలంటే యిష్టమున్న రేటుకంటే తగ్గించి బియ్యాన్ని అమ్మటం సాధ్యంకాదని మిల్లర్లు ఒక ప్రకటన విడుదల చేశారు.

మిల్లర్ల ప్రకటనలో గల మోసాన్ని బహిర్గతం చేస్తూ అడ్వోకేట్ రాజు యిలా అన్నారు:

"రైతులకు గిట్టుబాటయిన ధర పుంజాలంటే బియ్యం ధర తగ్గింపు వీలులేదని మిల్లర్లు చెబుతున్నారు. అసలు యథార్థం ఏమిటి?

క్వింటాల్ ధాన్యం ధర 33 రూపాయలుగా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ధరను బట్టిమాస్తే క్వింటాల్ బియ్యానికి రు 52 ధర అవుతుంది.

కాని మిల్లర్లు క్వింటాల్ బియ్యాన్ని రు. 79 అమ్ముతున్నారు. అంటే ప్రతి క్వింటాల్ బియ్యానికి రు. 27 లాభం మిగులుతున్నది. అయితే యింకురోగవాణాఖర్చులు వగైరా వుండేమాట వాస్తవమే. ఎన్ని ఖర్చులు పోనూ ఇంతలాభాన్ని మిల్లర్లకు వదలటం ఏరకంగానూ సమంజసం కాదు.

మిల్లర్లు యింతపెద్ద లాభాలు వదలి, వినియయదార్లను ఆ భారం మోయమనటం ఏమి న్యాయం? ఆహారకార్పొరేషన్ చేతగాని తనానికి బాధ్యత ప్రజలదా?

మిల్లర్లకు అధిక లాభాలు కట్టబెడుతుంటేనూ, అధికార నిరంకుశత్వంవల్ల, అనేకవిధాల కార్పొరేషన్‌కు ఖర్చులు పెరిగితేనూ ఆ భారాన్ని మోయటానికి ప్రజలు సిద్ధంగా నిర్ణయించుకోలేదు. ప్రజల జీవితాలతో చెలగాటం ఆడితే సహించి వూరుకోవటం కల్ల.

ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని ప్రజలు కోరుతున్నది

కార్మిక నాయకుని దౌర్జన్యం

(విశాలాంధ్ర విలేకరి)

మిల్లర్లు ప్రకటనలో గల మోసాన్ని బహిర్గతం చేస్తూ అడ్వోకేట్ రాజు యిలా అన్నారు:

"రైతులకు గిట్టుబాటయిన ధర పుంజాలంటే బియ్యం ధర తగ్గింపు వీలులేదని మిల్లర్లు చెబుతున్నారు. అసలు యథార్థం ఏమిటి?

క్వింటాల్ ధాన్యం ధర 33 రూపాయలు

ధరలు పెంచడానికి కాదు చౌకగా గిట్టుబాటయిన ధరలను తిండిగింజల్ని సమకూర్చేయమని. స్వార్థపర వర్గాల కేరలువిని ప్రజలు మోసపోరాదని మనవి చేస్తున్నాను. న్యాయమైన హోరాటాన్ని, తీవ్రతరం చేయమని కోరుతున్నాను."

మద్దూరి దీక్షకు మార్క్సిస్టుల తోడ్పాటు

రాష్ట్ర సచివాలయంముందు మద్దూరి మొహమ్మద్దీన్ ప్రారంభించి తలపెట్టిన నిరాహారదీక్షకు బలపరుస్తూ హైదరాబాద్ ఫూర్జిస్టు కమ్యూనిస్టు కమిటీ నేడొక ప్రకటన చేసింది.

బియ్యం ధరను తగ్గించాలని దీర్ఘకాలంగా జంటనగరాల ప్రజలు వెలిబుచ్చుతున్న కోర్కెను ప్రభుత్వం వినిపించుకోలేదని ఆ ప్రకటనలో విమర్శించారు. ప్రస్తుత పరిస్థితిలో మద్దూరి ప్రభృతులు తలపెట్టిన నిరాహార దీక్షను మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ పూర్తిగా బలపర్చుతుందని తెలిపారు.

బలిద్వీపంలో 10,000 ఆకలి చావులు

జెనీవా, అక్టోబరు 24

గత రెండు సంవత్సరాలుగా ఏర్పడిన తీవ్రక్షామం వల్ల బలిద్వీపంలో 10 వేల మంది మరణించారు.

సుమారు 80 వేలమంది ప్రజలు ఆకలి పంటలతో దాదు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారని, ఆ ద్వీపంలో పర్యటించి వచ్చిన రెడ్‌క్రాస్ ప్రతినిధివర్గం ప్రకటించింది.

పశ్చిమ బలిద్వీపంలోని ఒక గ్రామంలోనే 600 మంది ఆకలితో మరణించారు. ఆగ్రామ జనాభా మొత్తం రెండువేలు.

మహామీ, వగైరా అంటు వాధ్యులు యీ దీవులో ఏలయాండవం చేస్తున్నవని 1966 లోనే 5½ వేలమంది మహామీకి గురయ్యారని రెడ్‌క్రాస్ ప్రతినిధి వర్గం పేర్కొన్నది. ఈ వ్యాధులకి 500 పైగా 1966 లో మరణించారు.

సింహళంలో ప్రారంభమైన అంతర్జాతీయ జంతు ప్రదర్శన రాలో దైర్యక్ష యూనియన్‌పోషణలోపాల్గొనడానికిదూరతీరాలనుంచో వచ్చి 15 దేశాలనుండి ప్రతినిధులు హాజరైనారు.

విశాలాంధ్ర

నాయకత్రయ సమావేశం

అలీన నాయకత్రయ సమావేశం ఢిల్లీలో జయప్రదంగా ముగిసింది.

నేటి ప్రపంచాన్ని వేధిస్తున్న సమస్యలన్నిటిపైనా, ముఖ్యంగా వియత్నాంపైన, సామ్రాజ్యవాదుల వత్తిడికి గురౌతున్న బడుగు దేశాల పరిస్థితిపైన సంయుక్త ప్రకటన తన అభిప్రాయాలను వెలిబుచ్చింది.

ఉత్తర వియత్నాంపై అమెరికా విమాన దాడులను బేషరతుగా నిలిపివేయాలని, అలాజరిగితేనే, అక్కడ శాంతి స్థాపనకు మార్గం సుగమంకాగలదని సంయుక్త ప్రకటన స్పష్టం చేసింది.

1954 జెనీవా ఒప్పందాన్ని అమలుజరపటం, వియత్నాం నుండి విదేశీసేనల ఉపసంహరణ, శాంతి చర్చలలో దక్షిణ వియత్నాం విముక్తిసంఘటనకు భాగస్వామ్యం అను మూడు అంశాలను కూడా సంయుక్త ప్రకటన పేర్కొన్నది.

కాగా అలీనశక్తులు శాంతికై చేసిన ఈ ప్రతిపాదనలు అమెరికన్ దురాక్రమణదారులపై ఏమైనా ప్రభావం కలిగించగలవా అనేదే ప్రశ్న.

అలాంటి సూచన ఏదీకనపడటం లేదు. పైపెచ్చు, వియత్నాంలో యుద్ధాన్ని తీవ్రతరం చేయడానికే, జాన్సన్ ప్రయత్నిస్తున్నాడు.

మనీలాలో ప్రారంభమైన తన తొత్తు రాజ్యాల సమావేశంలో మాట్లాడుతూజాన్సన్, "హనోయ్ పెకింగ్‌లపై తీవ్ర చర్యలు" తీసుకోటానికి తాను వెనుకాడనంటూ ప్రగల్భాలు పలికాడు. దక్షిణ కొరియా, దక్షిణ వియత్నాం ప్రతినిధులుగా ఈ సభలో పాల్గొంటున్నకీలుబొమ్మలుయుద్ధాన్ని తీవ్రతరం చేయాలని, కోరుతున్నారు. దక్షిణ వియత్నాంలో అమెరికా నేనానివెస్ట్ మోర్‌లాండ్ మాట్లాడుతూ, వియత్నాం యుద్ధానికి అమెరికా ఇతోధికంగా నేనలను పంపాలని అన్నాడు.

కనుక మనీలా సమావేశం తర్వాత, వియత్నాం యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేయడానికి అమెరికా పన్నాగాలు పన్నుతున్నదని స్పష్టం.

ఇట్టి పరిస్థితులలో అమెరికా దురాక్రమణను అరికట్టేవిషయమై అలీన రాజ్యాలపై మరింత హెచ్చు బాధ్యత ఉన్నది.

సోవియట్, తదితర తూర్పు సోషలిస్టు దేశాలు ఇటీవలనే మాస్కోలో సమావేశమై ఉత్తర వియత్నాం జాతీయ విముక్తి పోరాటానికి ఇతోధిక సాయం చేయాలని నిశ్చయించాయి. అలీన దేశాలునైతం సోవియట్‌కు పూర్తి తోడ్పాటు ఇవ్వటం ద్వారానే, వియత్నాంలో అమెరికా దురాక్రమణను అంతం చేయడం సాధ్యం.

ఐక్యఆరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాజర్ చెప్పినట్లు ఈనాడు దక్షిణ వియత్నాంలోజరుగుతున్నది నిజానికి అంతర్యుద్ధం. ఇందులో కీలకపున అమెరికాసేనలు,రంగంలో ప్రవేశించి, మొత్తం వియత్నాం స్వాతంత్ర్యాన్ని హరించే దురుద్దేశంతో దురాక్రమణ యుద్ధాన్ని సాగిస్తున్నాయి.

తమ కిష్టమైన ప్రభుత్వాన్ని ఏర్పరచుకునే హక్కు దక్షిణ వియత్నాంప్రజలున్నదిఆహక్కును నిరాకరించేందుకే అమెరికా దురాక్రమణ యుద్ధాన్ని ప్రారంభించి, మొత్తం ఆసియా అంతటికీ యుద్ధజ్వాలలను విస్తరింప చేయాలని యత్నిస్తున్నది.

ఈ దురాక్రమణను అరికట్టటం నేడు స్వతంత్రరాజ్యాల కర్తవ్యం అలీనరాజ్యాల బాధ్యత అదే.

యుగోస్లావియా, ఐక్య ఆరబ్ రిపబ్లిక్ భారతదేశాలు మూడింటి లోనూ, ఈవిషయమై భారతదేశం ప్రత్యేకించి బలహీనమైన స్థితిలో ఉంది. అమెరికా ఆర్థిక సహాయం కొరకు అర్రులుచాచే విధానాన్ని భారత ప్రభుత్వం అనుసరిస్తూ ఉండటమే అందుకుకారణం.

అలీన విధానాన్ని శక్తివంతంగా అమలు జరపాలంటే ఈ ఆర్థిక పరాధీనతనుండి బైటపడటం అత్యవసరం.

"అన్ని రకాల విదేశీ ఒత్తిడులకు మేము గురయ్యాము. కాని అన్నిటినీ ఎదుర్కొన్నాము. ఇపుడు మా ప్రణాళికలను జయప్రదంగా అమలుపరుచుకొంటూ ముందుకు సాగుతున్నాము" అని ఐక్యఆరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాజర్ స్పష్టంగా పేర్కొన్నారు. భారతప్రభుత్వం అలా చెప్పగలస్థితి లోలేదు. పైపెచ్చు అనునిత్యమూ అమెరికా ఆర్థిక ఒత్తిడికి లొంగుబాటు ప్రదర్శిస్తున్నది.

కనుక అలీన దేశాలు తమలో తాము ఆర్థిక సాంకేతిక వాణిజ్యరంగాలలో ఇతోధికంగా సహకరించుకోవలెనని సంయుక్త ప్రకటన పేర్కొనటం ప్రత్యేకించి గమనించవలసిన అంశం. ఇట్టి చర్చలు సాగించేందుకై మూడు రాజ్యాల ఆర్థిక మంత్రులు త్వరలో సమావేశం కానున్నట్లు కూడా వార్త.

ఈ అంశాన్ని అమలు జరపవలసిన బాధ్యత భారత ప్రభుత్వంపై వుంది.

సోషలిస్టు దేశాలతోనూ, ఐక్య ఆరబ్ రిపబ్లిక్ వంటి అలీనదేశాలతోనూ ఆర్థిక, వాణిజ్య సంబంధాలు ప్రస్తుతమున్న స్థాయి కంటె మరెంతగానో పెంచుకోటానికి అవకాశాలున్నాయి. పదే పదే ఆ రాజ్యాలు అట్టి స్నేహహస్తాన్ని చాస్తున్నాయి; కాని అనేక సందర్భాలలో భారత ప్రభుత్వం, అమెరికా అనుకూలవర్గాల వత్తిడికి లొంగి యీ స్నేహహస్తాన్నిత్రోసిపుచ్చుతూవచ్చింది. ఆత్మహత్యాకరమైన ఈ ధోరణి ఫలితంగా, మన ఆర్థిక వ్యవస్థ ఆనాటి కానాడు అమెరికాపై మరింతగా ఆధారపడేదుస్థితికి దారితీస్తున్నది. ఈ ఆర్థిక పరాధీనత ఫలితంగా, రాజకీయంగా కూడా భారత ప్రభుత్వ అలీనవిధానం, కుష్కించి, నీరసించి, నామమాత్రావశిష్టమయ్యేస్థితి ఏర్పడుతూన్నది.

ఈ విషాద పరిణామం నుండి భారతదేశం బైటపడటానికి, అలీన నాయకత్రయ సమావేశం మరొక అవకాశాన్ని కలిగిస్తున్నది. ఈ అవకాశాన్ని భారత ప్రభుత్వం సద్వినియోగం చేసుకుంటుందా? లేక లోగడ అనేక అవకాశాలను జారవిడిచినట్లే, ఈసారికూడా, వదిలివేస్తుందా అనేదే ప్రశ్న.

"మహాసభ సాధించిన నిర్దిష్ట ప్రయోజనాలు ఏమిటో, ఇపుడే, ఇక్కడే చెప్పలేను. భవిష్యత్తులో అవి ఏమిటో బోధపరతాయి" అని యుగోస్లావ్ అధ్యక్షులు టిటో ఆశాభావాన్ని వెలిబుచ్చారు. ఈ ఆశాభావాన్ని ఆచరణలో నిజం చేయవలసిన బాధ్యత భారత ప్రభుత్వంపై ఉంది.

శ్రీ కామరాజ్ బీహార్ పర్యటన

పాట్న, అక్టోబరు 25

బీహార్ రాష్ట్రంలో వరద, వర్షాభావ ప్రాంతాల్లో మూడురోజుల పాటు పర్యటించే నిమిత్తం కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ ఢిల్లీనుండి నేడిక్కడకి వచ్చారు.

చైనా నాయకులు సాధించే దేమిటి?

చైనా "సాంస్కృతిక విప్లవం" పుట్టుపూర్వోత్తరాలను వివరిస్తూ భారతకమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ అధికారి 'న్యూఏజ్'లో వ్రాస్తున్న వ్యాసాలలోని కడపటి వ్యాసంలో మొదటి భాగాన్ని నేడు ప్రకటిస్తున్నాం. ఈ వ్యాసంలోని ఆఖరి భాగాన్ని రేపు ప్రకటిస్తాం.

శ్రీ జి. అధికారి

అంతర్జాతీయ సంబంధాల విషయంలో, ఈ "సాంస్కృతిక విప్లవం" పాత్ర ఎలాంటిదో పరిశీలిద్దాం. రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాడటం అనే పేరుతో సోషలిస్టు శిబిర ఐక్యతను, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతను విచ్ఛిన్న పర్చే చర్యలను తీవ్రతర మొనర్చుటకూ, విస్తరింపచేస్తున్నారు. సోవియట్ రాయబార కార్యాలయం వున్న వీధిలో ఏర్పాటు చేయబడిన అనుచితమైన, కవ్వింపు ప్రవర్తనలో ఇవి వ్యక్తమైంది. అవమానకరమైన రీతిలో. ఆ వీధిపేరునుమార్చి "రివిజనిస్టు వ్యతిరేక వీధి" అని కొత్తపేరు పెట్టారు. సోషలిస్టు శిబిరంపైకి, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంపైకి, తమదేశ ప్రజలను పురిగొల్పుతున్న ఈ "సాంస్కృతిక విప్లవం" మహా గొప్పదనీ, "కార్మికవర్గ విప్లవ"మని చెప్పుకొంటున్నారు.

ఇలాంటి "సాంస్కృతిక విప్లవానికి"నాయకత్వం వహిస్తున్నవాడు నిగ్గుపడిన, సోవియట్ యూనియన్‌లో లెనిన్, స్టాలిన్‌ల కాలంనుంచి కూడా "బూర్జువా సిద్ధాంతం" పరిపక్వమవుతూ వచ్చినవని చెప్పడం ఆశ్చర్యకరం. "కార్మికవర్గ సాంస్కృతిక మహా విప్లవం వర్ధిల్లాలి" అనే వ్యాసంలో "హంగ్‌క్వే" (రెడ్‌ఫ్లాగ్) పత్రిక (1966 జూన్) ఇలా పేర్కొన్నది.

"సోషలిస్టు ఉత్పత్తి సంబంధాలను స్థాపించిన వెనువెంటనే కార్మికవర్గ సాంస్కృతిక విప్లవాన్ని అమలు జరపడంలో సోవియట్ యూనియన్ విఫలమైంది. బూర్జువా సిద్ధాంతం పరిపక్వమై, ప్రజల మనస్సులను క్రమేణా పాడుచేసింది. చాపక్రింద నీరులాగా, అది వ్యాపించి, సోషలిస్టుఉత్పత్తి సంబంధాలను దెబ్బతీసింది. స్టాలిన్ మరణానంతరం, కృశ్చేవ్ రివిజనిస్టు గ్రూపు అధ్వర్యంలో ఇది మరింత నగ్న రూపంలో విప్లవ ప్రతీపశక్తుల రూపం ధరించింది." (చైనాలో సోషలిస్టు సాంస్కృతిక మహావిప్లవం - కరపత్రం సంబరు 4, నాలుగవపేజీ.)

16 అంశాల డాక్యుమెంటులోనూ, "హంగ్‌క్వే" పత్రిక వ్యాసాలలోను ఒక విషయాన్ని పదే పదే వక్కాణించారు. ఈ "సాంస్కృతిక విప్లవ" పరిణామ క్రమంలో అత్యంత చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఒక కొత్త నిర్మాణ వ్యవస్థ ప్రాదుర్భావం పొందినదని చెప్పుకొన్నారు. సాంస్కృతిక విప్లవకర గ్రూపులు,కమిటీలు,"రెడ్‌గార్డులే"ఈసంస్థలు. ఇదే అత్యంత చారిత్రక ప్రాధాన్యం కలిగివున్న కొత్త నిర్మాణ వ్యవస్థ "సాంస్కృతిక విప్లవ పరిణామ క్రమంలో ప్రజలు తమంతట తాను వీటిని సృష్టించుకొన్నారు"ని చెప్పబడుతున్నది. (హంగ్‌క్వే, 1966 ఆగస్టు)

ఈ ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు, పార్టీ కేంద్ర కమిటీ నాయకత్వానికి వివిధ స్థాయిలలోపార్టీ సంస్థలు ఈ ఉద్యమాన్ని నడపవానికిముందుకు రాగలవన్న నమ్మకంలేదు. అందుకే 16 అంశాల డాక్యుమెంటులో "పార్టీ నాయకత్వం సాహసోపేతంగా ఎంతవరకు ప్రజలను మేల్కొల్పి గలుగుతుందన్న దానిపైనే ఈ సాంస్కృతిక విప్లవ పర్యవసానం ఆధారపడి ఉంటుంది" అని పేర్కొన్నారు.

అందుకే, ఇంతకుముందు ఈ వ్యాసభాగాలలో వివరించినటు, ఆ డాక్యుమెంటు నాలుగు రకాల పరిస్థితులను వర్ణించింది. నిజానికి, "విప్లవకర సాంస్కృతి సంఘాలు" "రెడ్‌గార్డులు" దళాల పేరుతో చలామణి అవుతున్న సంస్థలే ఈ ఉద్యమాన్ని నడుపుతున్నాయి. వీటికి అన్నిచోట్ల పార్టీ కమిటీల తోడ్పాటు లభించటంలేదు. అనేకచోట్ల ఇవి పార్టీ సంస్థలలో సంపూర్ణ మవుతున్నాయి. ఉదాహరణకు 1966 ఆగస్టు 23 వ తేదీన "పీపుల్స్ డైలీ" సంపాదకీయ వ్యాసం చూడండి:

"కాన్పేడ్ మావోసేటుంగ్ సారధ్యంలో పార్టీ కేంద్రకమిటి యొక్క సరియైన నాయకత్వానికి వ్యతిరేకంగా ఏ ప్రాంతంలోని పార్టీ సంస్థ లేక యూనిట్ నడుస్తున్నప్పుడు ... దానిని ఎందుకు విపరీరించ కూడదు?

"విప్లవకర సంస్థల చేతను, విప్లవకర విద్యార్థుల చేతను ఏర్పాటు చేయబడిన రెడ్‌గార్డులు, రెడ్ ఫ్లాగ్ హోరాటదళాలు, విప్లవకర సంఘాలు కార్మికవర్గ నియంతృత్వంలోని చట్టబద్ధమైన సంస్థలే. వాటి చర్యలు విప్లవకరమైనవీ; చట్టబద్ధమైనవీ. విద్యార్థుల విప్లవకర చర్యలను వ్యతిరేకించే ప్రతి ఒక్కరూ బూర్జువా మావో ఉపదేశాలను, పార్టీ కేంద్రకమిటీ నిర్ణయాన్ని దాహంతంగా అతిక్రమిస్తున్నారన్నమాట." (పెకింగ్‌రివ్యూ 1966 ఆగస్టు 26.)

సెప్టెంబరు 15వ తేదీన పెకింగ్‌నుంచి 'ప్రావ్దా' విలేకరి యిలా తెలిపాడు:

"హంగ్‌వేపింగ్స్" (రెడ్‌గార్డులు) ప్రస్తుత కార్యకలాపాలలో ఒక విశిష్ట లక్షణం గోచరిస్తున్నది. ఫ్యాక్టరీలలోను, విద్యాసంస్థలలోను, సచివాలయాలలోను, రాష్ట్రాలలోను గల చైనా కమ్యూనిస్టు పార్టీ కమిటీలపైన. చివరకు పార్టీ బాధ్యులపైన, ప్రభుత్వాధికారులపైన వారు (రెడ్‌గార్డులు) తమ దాడులను రాను రాను తీవ్రతరం చేస్తున్నారు." అన్ని పార్టీ కమిటీలను అపాదమస్తకం దుమ్ము దులిపి పరిశుద్ధ మొనర్చే దాన్నతను" నవారి రెడ్‌గార్డుల చేతుల్లో పెట్టారు. ("ప్రావ్దా" సెప్టెంబరు 16)

వివిధ పట్టణాలలో, అనేక మంది పార్టీ బాధ్యులపైన రెడ్‌గార్డులు దాడులు చేస్తున్నారని, కొందరిపై దౌర్జన్య చర్యలు జరుపుతున్నారని ఆ విలేకరి వివరించాడు. ఈ సందర్భంలో ఆశ్చర్యం గొలిపే మరొక వాస్తవాన్ని ఆ విలేకరి పేర్కొన్నాడు. విద్యార్థులు, యువకులు అసంఖ్యాకంగా, పెద్ద ఎత్తున పాల్గొంటున్న ఈ ఉద్యమంలో "చైనా యువక కమ్యూనిస్టులీగ్" మనకు ఎక్కడా కన్పించదు. 1956 లో జరిగిన చైనా కమ్యూనిస్టుపార్టీ 8 వ మహాసభలో 2 కోట్లు సభ్యత్వంగల సంస్థగా ప్రకటించిన యువక కమ్యూనిస్టులీగ్ పేరు యీ ఉద్యమంలో ఎక్కడా విన్పించదు.

యువక కమ్యూనిస్టు లీగ్‌ను నమశీల విప్లవకర సంస్థగా రెడ్‌గార్డులు ఇంకెంత మాత్రం గుర్తించడంలేదని 'ప్రావ్దా' విలేకరి తెలుపుతున్నాడు. యువక కమ్యూనిస్టులీగ్ పత్రిక ప్రచురణ ఆగస్టు 19 వ తేదీ నుంచి నిలుపు చేయబడింది.

పార్టీ కమిటీలలోను యువక కమ్యూనిస్టులీగ్‌లోను రెడ్‌గార్డులు "విప్లవకర సాంస్కృతిక" సంఘాలు సంఘర్షణ పడుతున్న ఉదంతాలను ఇటలీ కమ్యూనిస్టుపార్టీ వార పత్రిక "రినస్సిటా" విలేకరి ఫ్రాంకో బెర్లొనెర్ కూడా పేర్కొన్నాడు. (సెప్టెంబరు 19 న రోమ్ నుంచి 'టాస్' పంపిన వార్త)

తూర్పు జర్మనీ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ 13 వ సమావేశంలో పొలిట్‌బ్యూరో సభ్యులు గంటర్ మిట్టాగ్ సమర్పించిన నివేదికలో ఇలా పేర్కొన్నాడు:

"చైనా నాయకులు తమ కార్యవిధానాన్ని పార్టీ సంస్థల సహాయంతో అమలు జరపడంలో విఫలమైన సంగతి గమనార్హం. అంతేకాదు, సోషలిస్టు ఆశయసాధనకు తమ జీవితాలను అంకితంచేసిన నిజాయితీపరులైన పార్టీ కార్యకర్తలపైన ప్రతీకార చర్యలు జరుపబడుతున్నాయి. పార్టీకి, పార్టీనాయకత్వానికి వ్యతిరేకంగా ఈ దుస్సాహసిక కార్యక్రమం తలపెట్టబడింది.

"అందుచేత సైనిక నాయకత్వం క్రింద "మావో దళాలు"గా చలామణీ అవుతున్న "సాంస్కృతిక విప్లవ" సంఘాలను అన్ని రకాల అత్యాచారాలు సాగించడానికి, ముఖ్యంగా పార్టీ బాధ్యులపైన కార్మిక, కర్షకులపైన దారుణ దౌర్జన్యకాండ జరిపి, భీతావహం కల్గించడానికి, నిరంతరం నిందాప్రచారాన్ని సాగించడానికి సృష్టించారు. (న్యూస్‌డ్యూషేలాండ్ 1966 సెప్టెంబరు 18)

జన చైనాలో వివిధ నగరాలు, పట్టణాల వీధులలో జరుగుతున్న "సాంస్కృతిక విప్లవం"లోని ప్రధాన లక్షణాలు ఇవి.

ఇలాంటి సాంస్కృతిక విప్లవంతో వారు సాధించదలచుకున్నదేమిటి.

పాత బూర్జువా, ఫ్యూడల్ సిద్ధాంతాలను సంస్కృతులను తాము ఈ విధంగా నిర్మూలిస్తున్నామని, ప్రజలలో కొత్త సంస్కృతిని కార్మిక వర్గ సిద్ధాంతాన్ని శాశ్వతమైన, విప్లవకరమైన అంతర్జాతీయ తాజనితమైన, మానవత పూరితమైన కొత్త సోషలిస్టు సంస్కృతిని, సిద్ధాంతాన్ని పెంపొందిస్తున్నామని వారు చెప్పుకొంటున్నారు.

కొన్ని సూటి ప్రశ్నలు

సోషలిజానికి ఇంకెంత మాత్రం సరిపడని సూపర్ స్ట్రక్చర్‌ను తాము మార్చివేస్తున్నామనీ, సోషలిస్టు నిర్మాణాన్ని, ఉత్పత్తిని మరింత త్వరితగతిని, మరింత సమర్థవంతంగా సాధించడానికి అనువైన పరిస్థితిని తాము సృష్టిస్తున్నామని వారు అంటున్నారు.

* ఇదే నిజమైతే ఈ సాంస్కృతిక విప్లవం పేరుతో చైనా సంస్కృతి, ప్రపంచ సంస్కృతి మహావిలువలపట్ల మహాపచారం ఎలా జరపవలసి వచ్చింది?

* మావో వ్యక్తిపూజను, మావో ఆలోచన ప్రాశస్త్యాన్ని హద్దూ పద్దూ స్తోత్రం చేస్తూ దాని చాటున దీనిని ఎందుకు సాగిస్తున్నట్లు?

* దీనికీ, దీనితోపాటే సాగించబడుతున్న సోవియట్ వ్యతిరేక నినదానికి అవినాభావ సంబంధం ఎలా సంభవమైనది? సోషలిస్టు శిబిరం, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో విచ్ఛిన్నకర చర్యలను దీనితోపాటే ఎందుకు తీవ్రతరం చేస్తూన్నదో వాటిని ఎందుకు విస్తరింపచేస్తున్నట్లు?

* దీనిని అమలుజరపటంలో పార్టీ కమిటీలలో ఎందుకు ప్రత్యక్షంగా సంఘర్షణలను విగురుతున్నట్లు? పార్టీ కార్యకర్తలపైన ప్రతీకార చర్యలు ఏల తీసుకొంటున్నట్లు? కార్మిక వర్గంగాని, యువక కమ్యూనిస్టు లీగ్ గాని ఇందులో పాల్గొనకపోవడానికి కారణమేమిటి?

ప్రస్తుతం చైనా ప్రజా రిపబ్లిక్‌ను తుదిపేస్తున్నరెడ్‌గార్డులు,'సాంస్కృతికవిప్లవ'కర సంఘాలు సాగిస్తున్న ఉపద్రవాన్ని నిరోధించడానికి నూనూగుమీసాల యువకులు, విద్యార్థులే మూలకందం. ఇది 'అపూర్వం'అంటున్నారు. నిజమే, ఇది అపూర్వమే. ఇంతకు ముందు 2 కోట్ల సభ్యత్వం కల్గిన యువక కమ్యూనిస్టు లీగ్‌లో గాని, మరి ఏ యితర

(మిగతా 6 వ పేజీలో)

రాష్ట్ర వ్యవసాయ కార్మిక మహాసభ

కార్యకర్తలకు సన్నాహక కమిటీ సూచన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, అక్టోబరు 25

గుంటూరుజిల్లా పెద వడ్లపూడిలో నవంబరు 10, 11 తేదీలలో జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 8 వ మహాసభకు ప్రతినిధులను పంపే విషయమై సన్నాహక కమిటీ నేడొక ప్రకటనలో జిల్లాలలోని సంఘ కార్యకర్తలకు కొన్ని సూచనలు చేసింది.

అయా జిల్లాలలోవున్న సభ్యత్వాన్నిబట్టి ప్రతినిధుల్ని పంపాలని కోరింది.

ఆ దృష్ట్యా చూచినప్పుడు వివిధ జిల్లాల నుంచి ఈ దిగువ పేర్కొన్న విధంగా ప్రతినిధుల్ని పంపటానికి అవకాశం వున్నదని సన్నాహక కమిటీ తెలిపింది.

జిల్లా పేరు	ప్రతినిధుల సంఖ్య
శ్రీకాకుళం	20
విశాఖపట్టణం	20
తూర్పుగోదావరి	60
పశ్చిమగోదావరి	100
కృష్ణా	100
గుంటూరు	150
నెల్లూరు	85
కడప	25
కర్నూలు	25
అనంతపురం	25
చిత్తూరు	25
ఖమ్మం	50
నల్గొండ	50
వరంగల్	50
మెదక్	40
కరీంనగర్	40
మహబూబ్‌నగర్	40
ఆదిలాబాద్	40
నిజామాబాద్	10
హైదరాబాద్	5
మొత్తం	980

ఉన్న అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకొని, ఎక్కువమంది ప్రతినిధులు మహాసభకు హాజరయ్యేటట్లు కృషిచేయాలని సన్నాహక కమిటీ విజ్ఞప్తి చేసింది.

జమ్మూలో సైనికులకు కోరాడ నాట్య ప్రదర్శన

జమ్మూ (జమ్మూ), అక్టోబరు 24

నేడిక్కడ శ్రీ కోరాడ నరసింహారావు బృందంవారు కూచిపూడి నాట్యాన్ని, ఆంధ్ర జానపద నృత్య గీతాలను ప్రదర్శించి సైనికుల మన్ననలు అందుకున్నారు.

కోరాడ నాట్య ప్రదర్శనను శ్రీ బి. పి. గోక్సే ప్రభుత్వ ఉపయోగపడిందని సెలవిచ్చారు.

సమాచార శాఖోద్యోగి శ్రీ యస్. నారాయణరావు నృత్య భావాలను తెలుగుపాటలను హిందీలోకి అనువదించి సైనికులకు తెలియజేశారు.

జాన్సన్ పర్యటన అంతరార్థం

నిక్సన్ స్పష్టీకరణ

న్యూయార్క్, అక్టోబరు 23

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ మనీలా వెళ్ళడం అమెరికా ఉన్నగ్రహ దేశాలన్నింటినీ సమీకరించడానికే తప్ప, వియత్నాం సమస్యపై శాంతి సంప్రదింపుల సాధనకు గాదని అమెరికా మాజీ ఉపాధ్యక్షుడు నిక్సన్ నేడిక్కడ ఒక టెలివిజన్ గోష్ఠిలో వెల్లడించారు.

జాన్సన్ దూర ప్రాచ్య పర్యటన గురించి పత్రికల్లో పెద్ద పెద్ద అర్థాటాలు చేసినప్పటికీ, ఈ పర్యటన సాధించేదేమీ లేదని అమెరికా ప్రజానీకం భావిస్తున్నదని ఆయన అన్నారు.

ఈ పర్యటన విలువ గురించి తీర్పు యిచ్చేముందు అది సాధించే ఫలితాలవరకూ ఆగివుండడం మంచిదన్నారు.

నవంబరులోజరిగేఎన్నికలసందర్భంలో ఆంతరంగిక రాజకీయాలను గురించి మాట్లాడటానికి జాన్సన్ ఆసియాలో పర్యటించడంలేదని ఆయన అన్నారు.

"సామ్రాజ్యవాద వ్యతిరేకశక్తుల సమైక్యత నేటి తక్షణావసరం"

సోషలిస్టు రాజ్యాల కర్తవ్యంపై ఉత్తర కొరియా పార్టీ ప్రకటన

ప్యాంగ్ యాంగ్, అక్టోబరు 25

కొరియా కార్మిక పార్టీ (ఉత్తర కొరియా కమ్యూనిస్టు పార్టీ) మహాసభ ఇటీవలనే జరిగింది. ఈ మహాసభలో కిమ్ ఇల్ సింగ్ ముఖ్యమైన ముగింపు ప్రసంగం చేశాడు.

మహాసభలో కిమ్ ఇల్ సింగ్ ప్రతిపాదించిన "ప్రస్తుత పరిస్థితి మరియు పార్టీ కర్తవ్యాలు "సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో తక్షణ కర్తవ్యాలు" అన్న రెండు నివేదికలను ఏకగ్రీవంగా ఆమోదించుతూ తీర్మానించారని సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది.

వియత్నామ్ సమస్యపై ఆ వార్తా సంస్థ చేసిన ప్రకటనలో ఇలా వుంది:

"ప్రపంచమంతటా ప్రగతిశీల శక్తులను, ప్రతీప శక్తులను మధ్య సాగుతున్న పోరాటంలో వియత్నామ్ సమస్య ఈనాడు ప్రధాన భూమిక వహిస్తున్నది. అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జాతీయ విముక్తికోసం వియత్నామ్ ప్రజలు సాగిస్తున్న యుద్ధం కేవలం ఆ దేశ ప్రజల స్వాతంత్ర్య పోరాటం మాత్రమేకాదు, అది సోషలిస్టు శిబిర రక్షణకు ఆనియాలోను, ప్రపంచమంతటా శాంతి రక్షణకుకూడా సాగిందబడుతున్న యుద్ధం. అంతేకాదు, జాతీయ విమోచన విప్లవ నిధికి ప్రపంచంలోని అన్నిదేశాల ప్రజల విప్లవ నిధులకు నిధికికూడా అది దోహదం కల్గిస్తున్నది."

వియత్నామ్‌లో అమెరికన్ సామ్రాజ్యవాదులు విస్తరింపచేస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని ప్రస్తావించి ఆ ప్రకటనలో ఇలా పేర్కొన్నారు;

"అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, వియత్నామ్ ప్రజల పోరాటానికి సమర్థవంతమైన సహాయాన్ని అందజేసే నిమిత్తం ప్రపంచంలోని సామ్రాజ్య వ్యతిరేక శక్తులన్నీ - సోషలిస్టు శిబిరం, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం, కార్మికోద్యమం, జాతీయవిమోచన ఉద్యమం దృఢంగా ఐక్యమై ఏక త్రాటిపై సమీకృతం కావాలి."

ఆ ప్రకటనలో యింకా యిలా వక్కాణించారు:

(మిగతా 6 వ పేజీలో)

సింహళ ఉపఎన్నికల్లో ప్రభుత్వపార్టీకి పరాజయం

కొలంబో, అక్టోబరు 25

సింహళ పార్లమెంటుకు నిన్న జరిగిన మూడు ఉప ఎన్నికల్లో ప్రభుత్వపార్టీ అయిన యునైటెడ్ నేషనల్‌పార్టీ ఘోర పరాజయం పొందింది. ఈ మూడు స్థానాలలోను ప్రతిపక్ష బండారునాయకే నాయకత్వానగల శ్రీలంక ఫ్రీడంపార్టీ గెలుపొందింది. దీనితో ఈ పార్టీ బలం పార్లమెంటులో 42 మందికి పెరిగింది.

ఈ ఎలెక్షనులు ప్రస్తుత డడ్లీ సేనానాయకే ప్రభుత్వాన్ని కూలద్రోయలేకపోయినప్పటికీ, అతని 19 మాసాల పాలనలో మొదటిసారిగా జరిగిన ఈఉపఎన్నికలఫలితాలు సేనానాయకే ప్రభుత్వానికి ప్రజలలోగల విశ్వాసాన్ని, ఆ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను పునరాలోచించ వలసిన పరిస్థితి కలుగజేశాయని రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

157 స్థానాలు గల సింహళ పార్లమెంటులో ప్రస్తుతం బలాబలాలు ఈ విధంగా ఉన్నాయి.

యునైటెడ్ నేషనల్ పార్టీకి (స్పీకరుతో సహా) 66 స్థానాలు; ఫెడరల్ పార్టీకి 14; శ్రీ లంకా ఫ్రీడం సోషలిస్టుపార్టీ 6; తమిళ్ కాంగ్రెస్ 3 ఫిలిప్ గుణవర్దనే నాయకత్వాన గల మహాజన ఏకతా పెరమునపార్టీకి 2 వ స్థానమూ వున్నాయి, ఈ 5 పార్టీలు ప్రభుత్వ పక్షంగా ఉన్నాయి.

ప్రతిపక్షంలో శ్రీ లంకాఫ్రీడం పార్టీకి 42; లంకా సమాజపార్టీకి 10; కమ్యూనిస్టు పార్టీకి 4; జాతీయ విముక్తి పెరమున పార్టీకి ఒక స్థానం. మరో 5 గురు ఇండిపెండెంట్లు.ఆరుగురు నామినేటెడ్ సభ్యులు ఉన్నారు.

29 వ తేదీన రాజమండ్రికి శ్రీ భూపేష్ రాక

(విశాలాంధ్ర విలేకరి)

రాజమండ్రి, అక్టోబరు 25

రాజ్యసభలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా ఆంధ్ర పర్యటన సందర్భంగా యీ నెల 29 వ తేదీన రాజమండ్రి పట్టణం సందర్శించనున్నారు.

29 వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీ గుప్తా పార్టీసభ్యులు సాయుధపోరాట యోధుల జనరల్‌బాడీ సమావేశంలో ప్రసంగిస్తారు. శ్రీ వెంకటేశ్వర టాకీస్‌లో జనరల్‌బాడీ సమావేశం జరుగుతుందని జిల్లాపార్టీ కార్యదర్శి శ్రీ సూర్యనారాయణ ప్రకటిస్తున్నారు.

అదేరోజు (29 వ తేదీ) సాయంత్రం సుబ్రహ్మణ్యం మైదానంలో జరిగే బహిరంగ సభలో శ్రీ భూపేష్‌గుప్తా ప్రసంగిస్తారు.

బొగ్గుగని ప్రమాదంలో 14 మంది మరణం

దొగోటా, అక్టోబరు 24

బోయకా రాష్ట్రంలోని సమాకా బొగ్గుగనిలో ప్రేలుడు ఫలితంగా కప్పుకూలి పోవుటవల్ల 14 మంది. గని కార్మికులుగనిలో కూరుకుపోయి చనిపోయినట్లు భావింపబడుతోంది.

ప్రమాదం జరిగి 9 గంటలయిపోయింది. వారిని రక్షించగలమనే ఆశకూడా ఏమాత్రం లేదు. భూగర్భంలో 300 అడుగుల లోతున వారు కూరుకు పోయారు.

ఇక్కడికి సమీపంలోనే వున్న మరో గనిలో కూడా ప్రమాదం సంభవించినందున తొమ్మండుగురు చనిపోయారు. 15 మందికి ప్రమాదకరమైన గాయాలు తగిలాయి.

కార్మికవర్గ సోషలిజానికి చైనానాయకుల 'సోషలిజానికి' భూమ్యాకాశాలంత వ్యత్యాసం

ప్రావ్దా నిశిత విమర్శ

మాస్కో, అక్టోబరు 24

సామాజిక సమానత్వ సాధనకు చైనా పట్టి మొరటుపద్ధతిని అవలంబిస్తున్నదని, ఇది దారిద్ర్యాన్ని శాశ్వతంగాఉంచటమేకాగలదని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్దా' నేడు నిశితంగా విమర్శించింది.

'అభివృద్ధి నిరోధక, పెటీ బూర్జువా వ్యవస్థ పతనానికి ఎంత దుర్భర పరిస్థితులు నెల

ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై 27 న విశాఖలో హర్తాళ్

అఖిలపక్ష కార్యాచరణ సమితి ఏర్పాటు

విశాఖపట్టణం, అక్టోబరు 24

ఉక్కుఫ్యాక్టరీ సమస్యపై ఆందోళన కొనసాగించేందుకు నిన్న యిక్కడ ప్రజాపార్టీ నాయకులు శ్రీతెన్నేటి విశ్వనాథంగారి అధ్యక్షతన జరిగిన సమస్యలో అఖిలపక్ష కార్యాచరణ సమితి యేర్పడింది.

27 న హర్తాళ్‌కు పిలుపు

27 వ తేదీన విశాఖనగరం అంతటా హర్తాళ్ జరపాలని. శ్రీ అమృత రావుగారి నిరాహార దీక్షవల్ల తమ సంతీవ్రతను వ్యక్తం చేయాలనీ. యీ సమస్య ప్రజలకు విజ్ఞప్తి చేసింది. రోడ్లు రవాణా, బస్టులకోట్లు, కిరాణా. ఫ్యాన్సీ, పందుల దుకాణాలు, హోటళ్లు, సినిమాలు, మూసివేయాలని కోరారు. యం. వి. భద్రం (కమ్యూనిస్టుపార్టీ), యం. వరహాలు చెట్టి (గ్రాంథవిక్రేత), వి. శ్రీహరిరావు(జనసంఘ్) నిష్టల సోమయాజులు(కాసనమండలిసభ్యుడు) గార్లతో ఏర్పాటయిన ఒక ఉపసంఘం యీ హర్తాళ్ కోసం అప్పుడే సన్నాహాలు ప్రారంభించింది.

హర్తాళ్ రోజున స్థానిక మున్సిపల్ స్టేడియంలో అఖిలపక్ష బహిరంగసభ ఏర్పాటు చేయబడుతున్నది.

ఉక్కుఫ్యాక్టరీ సమస్యపై ఆందోళన కోసం యేర్పడిన రాష్ట్రస్థాయి అఖిలపక్ష కార్యాచరణ సమితి సమావేశం 27 వ తేదీన విశాఖపట్టణంలోనే జరుగుతుందని శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రకటించారు.

స్థానిక కార్యాచరణ సమితిలోకి వివిధ ట్రేడ్‌యూనియన్‌ల, ప్రజా, పౌరసంస్థల ప్రతినిధులను కూడా కోఆప్ట చేసుకోవాలని నిర్ణయించబడింది.

22 వ తేదీ బహిరంగసభ

22వ తేదీన స్టేడియం గ్రౌండ్‌లో బహిరంగసభ చాలా విజయవంతంగా జరిగింది సభకు మున్సిపల్ చైర్మన్ శ్రీ టి. యస్. యస్. రాజు అధ్యక్షత వహించారు. సభలో శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ యం.వి.భద్రం, శ్రీ కందాళ సర్వేశ్వరశాస్త్రి, శ్రీ వెంకట రామయ్య, శ్రీ జె. ఎల్లోజిరావ్, శ్రీ సింగవరపు సూర్యారావు, శ్రీవై. విజయకుమార్. వి. వెంకటసుబ్బయ్య, శ్రీతె. ఎస్. ఎ. ఎస్. రాజు, పైడితల్లినాయుడు, శ్రీమల్లాది సూర్యనారాయణశాస్త్రి, పి. మనవాళ్యయ్యనాయుడు, కర్రిఅప్పారావు, శ్రీమానికొండవెంకటేశ్వర్లు, కె. రాజమోహన్, వెంకటేశ్వరరావు, జె. వి. కె. వల్లభరావు(వక్తలు ప్రసంగించారు.

నిరాహారదీక్ష జరుపుతున్న శ్రీ అమృతరావునూ, శ్రీ యస్. యస్. యస్, రెడ్డిని అభినందిస్తూ సభలో యేకగ్రీవంగా ఒక తీర్మానం ఆమోదించారు.

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహాసభ సన్నాహం

ఆహ్వానసంఘం యేర్పాటుకు సమావేశం

గుంటూరు, అక్టోబరు 24

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహాసభ ఆహ్వాన సంఘం యేర్పాటుకు, యితర సన్నాహాలు ప్రారంభించే టందుకు, గుంటూరు, తెనాలి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘాల కార్యకర్తల, ఉద్యమ సానుభూతిపరుల సమావేశం యీ నెల 29 వ తేదీన ఉదయం 12 గంటలకు రేపేంద్రపాడు వంతెన వద్ద జరుగుతుంది.

ఈ సమావేశానికి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, శ్రీ కృపానందం హాజరౌతారు.

ఆహ్వానితులంతా పై సమావేశానికి సకాలంలో హాజరుకావాలని శ్రీ షేక్ ఖాసిం ఖాన్ (తెనాలి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు) శ్రీ గొరెకపూడి జోసెఫ్ (కార్యదర్శి). శ్రీ బొంతా సాములు (గుంటూరు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు), శ్రీ ఎం. వెంకటేశ్వర్లు (కార్యదర్శి) విజ్ఞప్తి చేస్తున్నారు.

పాకిస్తాన్‌కు చైనా సహాయం

కాశ్మీర్ సమస్యపై చెన్ యీ హామీ

హాంకాంగ్, అక్టోబరు 23

చైనా విదేశాంగమంత్రి చెన్‌యీ. పాక్ విదేశాంగమంత్రి షరీఫుద్దీన్ పిర్జాదాతో పెకింగులో నేడు సంధానములు జరిపారు.

"స్వయం నిర్ణయాధికారంకోసం కాశ్మీరు ప్రజలు జరుపుతున్న పోరాటంలో" చైనా, పాకిస్తాన్ తరఫున నిలబడుతుందని చెన్‌యీ చెప్పినట్లు పెకింగ్ రేడియో ప్రసారం చేసింది.

పాక్ విదేశాంగమంత్రి గౌరవార్థం యేర్పాటుచేసిన విందులో చెన్‌యీ పైవిధంగా ప్రసంగించారు.

"మీ జాతీయ స్వాతంత్ర్యాన్ని రక్షించుకోడంలోను, విదేశాల విస్తరణను,దురాక్రమణను ప్రతిఘటించడంలోను, స్వయంనిర్ణయ హక్కును సాధించడం కోసంకాశ్మీరుప్రజలు జరుపుతున్న పోరాటంలోను చైనాప్రభుత్వం, ప్రజలు గతంలోవలెనే ఎల్లప్పుడు పాకిస్తాన్‌తోనే కలిసివుంటారని మీరు నమ్మవచ్చు"నిచెన్‌యీ విందాకుహోము యిచ్చారు.

"దక్షిణాసియాలో సుస్థిరత్వం ఏర్పడ్డానికి దురాక్రమణ పట్ల పాకిస్తాన్ వ్యతిరేకతను చైనా బలపరచడం అత్యంత అవసరమని పాక్ విదేశాంగ మంత్రిగారితో సమాధానంగా చెప్పారు.

తిరుగుబాటు నాయకుని అప్పగింత

ఫాయ్‌లాండ్‌కు లావోస్ డిమాండ్

వియంతియానే, అక్టోబరు 24

ఈ వారం తమ దేశంలో తిరుగుబాటును విఫలయత్నం చేసి, తదుపరి పలాయనం చిత్తగించిన వైమానిక దళాల అధిపతి జనరల్ ఖావోహూను. అతడి అనుచరులను తిరిగి తమకు అప్పగించవలసిందిగా థాయ్‌లాండ్ ప్రభుత్వాన్ని కోరేందుకు, లావోస్ మంత్రివర్గం నేడు తీర్మానించింది.

ఖావోహూనూ, అతడి అనుచరులనూ మూకుమ్మడి హత్యాకాండ అభియోగం తెచ్చి విచారించాలని లావోస్ ప్రభుత్వం నిర్ణయించింది.

సైగాన్ సమీపంలో పోలీసుచెక్‌పోస్టుపై గెరిల్లాల దాడి

సైగాన్, అక్టోబరు 23

గతరాత్రి వీర వియత్కాంగ్ దళ మొకటి సైగాన్‌కు నాల్గుమైళ్ళ దూరంలోని పోలీస్ చెక్‌పోస్టుపై దాడిచేసి, నలుగు పోలీసులను ఒక ప్రభుత్వాధికారిని వధించినట్లు దక్షిణ వియత్నామ్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

సైగాన్‌కు 6 మైళ్ల దూరంలో మరోచోట కూడా వియత్కాంగ్ దళాలు ప్రభుత్వ సేనల మీద, అమెరికా సైనికుల మీదా దాడిచేశాయని. అయితే అదాడులను త్రిప్పికొట్టగల్గామని ఆయన చెప్పారు.

వియత్‌కాంగ్ గెరిల్లాలు ప్రభుత్వ సైనికుల దుస్తులలో మారు వేషాలు వేసికొని వచ్చి, ప్రభుత్వాధికారిని. పోలీసులను వధించారని ఆయన చెప్పారు.

అమెరికా విమానాలు నిన్న ఉత్తర వియత్నామ్ సైనిక కేంద్రాలపై బాంబులవర్షం కురిపించాయని అమెరికా సైనిక ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

దానంగ్ విమానాశ్రయపరిసరాల్లో ఉభయ పక్షాలకు మధ్య జరిగిన సంఘర్షణల్లో 33 మంది వియత్‌కాంగ్‌గెరిల్లాలు మరణించినట్లు అమెరికా సైనిక ప్రతినిధి చెప్పారు.

విజయవాడలో సాహిత్య గోష్ఠి

విజయవాడ, అక్టోబరు 24

వారం వారం విశాలాంధ్ర ప్రచురణాలయంలో జరిగే సాహిత్య గోష్ఠి కార్యక్రమంలో 22 వ తేదీ శనివారం శ్రీ తాడిగిరి పోతరాజుగారి కథాపఠనం జరిగింది.

ఆంధ్రప్రభ కథల పోటీలలో వరుసగా రెండేండ్లు బహుమతి లందుకొని, భారతి, ఆంధ్ర పత్రికలలోనూ విప్లవ సందేశంలోను కథలు విరివిగా వ్రాసి ప్రస్తుతం హుజూరాబాదులో వుంటున్న గోష్ఠి ఆరంభంలో, శ్రీ తాడిగిరి పోతరాజు గారిని విశాలాంధ్ర ప్రచురణాలయం సంపాదకులు శ్రీ నిడమర్తి ఉమామహేశ్వరరావు సభికులకు పరిచయంచేశారు.

తదుపరి శ్రీ పోతరాజుగారు 'ముష్టివాళ్ళు' "నాన్న" "చివరి అంచన" "గాజుకిటికీ" అన్న కథలు చదివి వినిపించారు.

అభ్యుదయ భావాలు, సాంఘిక ప్రయోజనం కలిగిన పైనాలుగు కథలూ సభికులను విశేషంగా ఆకర్షించాయి. పరిస్థితుల ప్రాబల్యం కారణంగా బొంగరా మారిన వ్యక్తి మానసిక ప్రవృత్తిని, పరిణామాన్నీ చిత్రించిన "గాజుకిటికీ" అన్న కథను రసాత్మకమైన కథను విన్న ప్రేక్షకులు కరతాళధ్వనులు చేశారు.

సభికుల పరస్పర పరిచయాలతో గోష్ఠి కార్యక్రమం ముగిసింది.

రాజమండ్రి, అక్టోబరు 23

రాజమండ్రి పేపరు మిల్లులో రోజుకు 33 టన్నుల కాగితాన్ని ఉత్పత్తి చేయగల కొత్త యూనిట్‌ను శ్రీ వి. యస్. కోటామీ యీ రోజున ప్రారంభోత్సవం చేశారు. రాజమండ్రి ఆంధ్రా పేపరుమిల్లు విస్తరణ కార్యక్రమంలో ఇది మొదటి మెట్టు. 30 టన్నుల ఉత్పత్తి శక్తిగల మరో యూనిట్ జూన్‌లో ఉత్పత్తి ప్రారంభిస్తుంది.

తొండ తిరుమలగిరి గ్రామంలో భూస్వాముల కాల్పులు

ఒక మార్క్సిస్టుపార్టీ కార్యకర్త మృతి: ముగ్గురికి గాయాలు

హైదరాబాద్, అక్టోబరు 24

సూర్యాపేటతాలూకా తొండతిరుమలగిరి గ్రామంలో శుక్రవారంనాడు స్థానిక కాంగ్రెస్ పార్టీకి, జనసంఘానికి చెందిన దూస్కాపులు వారి అనుచరులు ఒక యింటిపై దాడిచేసి కాల్పులు జరిపారు.

ఈ కాల్పుల్లో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకి చెందిన ఒక కార్యకర్త అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.

ఒరిస్సా మంత్రికి తిరిగి పాత మంత్రిత్వ శాఖల కేటాయింపు

ముఖ్యమంత్రి శ్రీ త్రిపాఠి వివరణ

కలకత్తా, అక్టోబరు 24

తాను ఒరిస్సాకు చేరుకున్న అనంతరం సాధ్యమైనంత త్వరలో మంత్రి సత్యప్రియ మహంతి తిరిగి రవాణా, వర్క్స్ పోర్టుపోలీసులను అప్పగించడం జరుగుతుందనిఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ సదాశివ త్రిపాఠి నేడిక్కడ డమ్ డమ్ విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

శ్రీ త్రిపాఠి ఢిల్లీనుండి భువనేశ్వర్‌కు వెళ్తూ ఇక్కడ విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగారు.

ఒరిస్సా మంత్రివర్గ సంక్షోభాన్ని పరిష్కరించే దృష్ట్యా, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ కోర్కె ననుసరించి, రవాణా పర్యాటక మంత్రిత్వ శాఖలను తిరిగి శ్రీ సత్యప్రియ మహంతికి అప్పగించ నున్నట్లు ఆయన చెప్పారు.

గత సెప్టెంబరు 3 న మంత్రిత్వశాఖలను శ్రీ త్రిపాఠీ మార్చిన అనంతరం రాష్ట్ర మంత్రులు మూకుమ్మడిగా రాజీనామాలు ఇవ్వటం,ఆ తర్వాత శ్రీ కామరాజ్ ఆదేశంపై రాజీనామాలను ఉపసంహరించుకోవడం పాఠకులకు విదితమే.

మిగతా మంత్రివర్గ సభ్యుల పోస్టుపోలీసులతో ఎట్టి మార్పులు పుండబోవని శ్రీ త్రిపాఠి చెప్పారు.

గత కొలదిమాసాలుగా ఒరిస్సా మంత్రివర్గంలో వచ్చిన తగాదాలను గురించి కాంగ్రెస్ అధ్యక్షునికి వివరించానని ఆయన అన్నారు.

కాంగ్రెస్ వ్యతిరేక కూటమిలో వున్న మాజీ ముఖ్యమంత్రులు శ్రీ హరేకృష్ణ మహతాబ్, నవకృష్ణచౌదరి లతో తాను రహస్యంగా లాలూరీపడుతున్నట్లు చెప్పటం తన మంత్రివర్గ సభ్యులు కొందరు నమ్మించిన విజ్ఞప్తి పత్రంవల్ల ఏర్పడిన అపోహలను తొలగించగలిగానని శ్రీ త్రిపాఠీ చెప్పారు.

ఐరాసలో శ్రీమతి సుబ్బులక్ష్మి సంగీత కచ్చేరీ

ఐరాస, అక్టోబరు 23

ప్రఖ్యాత భారతీయ సంగీత విద్వాంసురాలు శ్రీమతి ఎం. ఎస్. సుబ్బులక్ష్మీగానంతో ఐరాస జనరల్ అసెంబ్లీ హాలు నేడు ప్రతిధ్వనించింది.

రేపు జరగనున్న ఐరాస దినం పంధర్భంగా సుబ్బులక్ష్మి సంగీత కార్యక్రమం ఏర్పాటుచెయ్యబడింది.

అసెంబ్లీ హాలులో ఆసీనులైవున్న జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ పాష్పాన్, ప్రధాన కార్యదర్శి ఉథాంట్, దౌత్య ఉద్యోగులు, అధికార్లు ప్రత్యేక ఆహ్వానితులు సుమారు 1600 మంది ప్రేక్షకులు సుబ్బులక్ష్మీగాన మాధుర్యాన్ని తన్మయత్వంతో విన్నారు. ఆమె పాడుతూంటే మధ్యమధ్య అనేకసార్లు హర్షం వ్యక్తం చేశారు.

కార్యక్రమం ప్రారంభించడానికి ముందు ఉథాంట్ కాబినెట్‌లో ప్రధానోద్యోగి భారతీయ సంగీతాన్ని సభికులకు పరిచయం చేస్తూ ప్రసంగించారు.

సంగీతానికి భౌగోళిక సరిహద్దులులేవనీ, అది విశ్వమానవ బాషను మాట్లాడుతుందనీ ఉథాంట్ సంగీత కార్యక్రమాన్ని ప్రస్తుతిస్తూ చెప్పారు.

పాక్ - చైనాలతో శాంతియుత పరిష్కారం

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రణాళికలో సూచన

సూర్యాపేట్, అక్టోబర్ 24

ఆసియా రాజ్యాల స్వాతంత్ర్య పరిరక్షణ అవసరం దృష్ట్యా. భారత చైనా వివాదాలు. భారత పాక్ వివాదాలు శాంతియుతంగా పరిష్కారం కావడం అవసరంఅని మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీవారు యీరోజు విడుదల చేసిన తమ ఎన్నికల ప్రణాళికలో సూచించారు.

భారత చైనాదేశాల సయోధ్య ప్రాతిపదిక మీద అమెరికా వ్యతిరేక సంఘటన యేర్పడాలని వారు కోరారు.

వియత్నాం యుద్ధాన్ని విస్తరింపజేస్తున్న అమెరికా దుశ్చర్యలను భారత ప్రభుత్వం గట్టిగా ప్రతిఘటించాలి. వియత్నాంలో అమెరికా దురాక్రమణను నిర్ద్వంద్వంగా ఖండించాలి అని కోరారు.

సామ్రాజ్య, వలసవాద వ్యతిరేకమైన స్వతంత్ర విదేశాంగ విధానాన్ని భారతదేశం అనుసరించాలి అని వారు యీ ప్రణాళికలో డిమాండు చేశారు.

దేశీయ వ్యవహారాలను సంబంధించిన భాగంలో జీవితావసర వస్తువులపైన పన్నుల తగ్గింపు, బ్యాంకుల జాతీయకరణ, ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించడం, రక్షణవ్యయం తగ్గింపు మొదలైన అంశాలు నూచించారు.

టాంకుల నిర్మాణంలో దేశీయ లోహాల వినియోగం

మద్రాసు, అక్టోబరు 24

అవడి భారీ వాహనాల ఫ్యాక్టరీలో దేశీయ లోహాలను గతంలోకన్నా ఎక్కువపరిమాణంలో వినియోగించి టాంకులను నిర్మిస్తున్నారని రక్షణ పరికరాల ఉత్పత్తి కేంద్ర మంత్రి శ్రీ ఎ. యం. థామస్ నేడిక్కడ అవడి ఫ్యాక్టరిని సందర్శించిన అనంతరం నిన్నా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

ఇ.యస్.ఐ. చట్టాన్ని ధిక్కరించినందుకు జరిమానాలు

హైదరాబాదు, అక్టోబరు 24

హైదరాబాద్‌కు చెందిన ఎ. పి. నరసింహులు అండ్ బ్రదర్స్ ఫ్యాక్టరీ యజమానులు, సికిందరాబాద్‌కు చెందిన ప్రీమియర్ ప్రింట్సు యజమానులకు ఇ. ఎస్. ఐ. చట్టంలోని కొన్ని నిబంధనలను అతిక్రమించినందుకు హైదరాబాద్ సిటీ మేజిస్ట్రీటు కోర్టు ఒక్కొక్కరికి రు. 150 లు చొప్పునజరిమానా విధించింది.

ఆదోని తాళిమిల్లు యజమాని రిత్వాదులను అధికారులను చూపనందుకు హైదరాబాద్ ఇ. ఎస్. ఐ. కోర్టు న్యాయాధిపతి రు. 300 లు జరిమానా విధించారు. జరిమానా చెల్లించకపోతే రెండు నెలలు జైలుశిక్ష అనుభవించాలి.

ప్రత్యేక కొండజాతి రాష్ట్రం కోసం 25 వేలమందిప్రదర్శన

షిల్లాంగ్‌లో హర్తాళ్

షిల్లాంగ్, అక్టోబరు 24

కొండజాతులకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పరచాలని కోరుతూ అఖిలపక్ష కొండజాతి నాయకులసభ చేసిన విజ్ఞప్తిమేరకు నేడిక్కడ హర్తాళ్ జరిగింది.

(తొలి వార్తలు నిన్న యిచ్చాము)

పట్టణంలోని దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, మార్కెట్లు, సినిమాహాళ్ళు, రవాణా సాధనాలు పూర్తిగా నిలిచిపోయాయి. దసరా విగ్రహాల పూరేగింపును పురస్కరించుకొని రాష్ట్రప్రభుత్వం ఆలోజున సెలవు ప్రకటించింది.

ప్రదర్శనలలో పాల్గొనేవారు మిసహా. పట్టణంలోని ప్రజలంతా యిళ్ళలోనే వుండిపోయారు.

సాయంత్రం సుమారు 25 వేలమంది ప్రజలతో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది. ఊరేగింపులో భారీ. జైనులాగానే తెగలకు చెందిన స్త్రీ పురుషులు, పిల్లలు కూడా పాల్గొన్నారు. ఊరేగింపు ప్రధానవీధులగుండా వెళ్ళి రింగెస్ మైదానం వద్దకు చేరుకుంది. అక్కడ బ్రహ్మాండమైన బహిరంగ సభ జరిగింది. కొండజాతులకు ప్రత్యేక రాష్ట్రం కావాలి" ప్రత్యేక రాష్ట్రం యివ్వనిదే విశ్రమించం" "జాతీయ సమైక్యతకు కొండజాతి రాష్ట్రం అవసరం" అనే నినాదాలు యిస్తూ బానర్లదర్శనం. పలకాలతోను ఊరేగారు.

బహిరంగసభలో కొండజాతి నాయకుడు, పార్లమెంటు సభ్యుడు ప్రొఫెసరు జి. సి. స్నెల్ ప్రసంగిస్తూ భారతదేశ భౌగోళిక సమగ్రతకు అస్సాం కొండ ప్రాంతాలు నరిక్ష స్థలమని చెప్పారు, "ప్రభుత్వం కొండజాతులకు ప్రత్యేక రాష్ట్రం యివ్వడానికి నిరాకరిస్తే, మిజోకొండల్లో జరుగుతున్న తిరుగుబాటువంటిదే ఇక్కడ కూడా వస్తే, అందుకు కేంద్రప్రభుత్వం బాధ్యత వహించాల్సి వుంటుంది" అని ఆయన హెచ్చరిక చేశారు.

భారతదేశ యీశాన్య సరిహద్దులో భద్రత ఏర్పడాలంటే వెంటనే కొండజాతుల రాష్ట్రాన్ని ఏర్పరచాలని ఆయన కోరారు.

అస్సాంలోని కొండ ప్రాంతా లన్నిటినీ కలిపి ప్రత్యేక కొండజాతి రాష్ట్రాన్ని ఏర్పరచాలని కొండజాతి ప్రజలపార్టీ అధ్యక్షుడు సభకు అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

అంతకు ముందు స్థానిక నికోల్స్‌రాయ్ ప్రసంగిస్తూ, ప్రత్యేక రాష్ట్రం కోసం తాము జరిపే ఉద్యమంలో నిన్న జరిగిన హర్తాళ్ ఒక ముఖ్యఘటన అని చెప్పారు. మంత్రివర్గ ఉపసంఘం సూచించిన ఉపరాష్ట్రం తమకు అంగీకారయోగ్యం కాదని ఆయన చెప్పారు.

"భారత యూనియన్‌లో భాగంగా కొండజాతిప్రజలకుప్రత్యేకరాష్ట్రం ఏర్పరచడానికి కేంద్రప్రభుత్వం వెనకాటపడుతున్నందుకు యీ సభ ఆందోళన వ్యక్తం చేస్తోంది" అని తీర్మానించింది.

అస్సాంలో భాగంగా ఉపరాష్ట్రాన్ని ఏర్పరుస్తామని మంత్రివర్గ ఉపసంఘం చేసిన సూచన సరికాదనీ, ప్రత్యేక కొండజాతి రాష్ట్రాన్నిఏర్పాటు చెయ్యాలనీ కోరుతూ తీర్మానించారు.

తమ కోర్కె సాధనకు శాంతియుత పద్ధతుల్లో ఉద్యమాన్ని నడపడానికి కొండజాతి ప్రజలు సిద్ధంగా వుండాలని విజ్ఞప్తి చేసింది.

మనీలాసభా ప్రాంగణంలో వేలాది విద్యార్థుల నిరసనప్రదర్శన

యుద్ధోన్మాది జాన్సన్ పట్ల ఆగ్రహావేశాలు: ప్రదర్శకులపై సైనికుల కాల్పులు

మనీలా, అక్టోబరు 24

వియత్నాం యుద్ధవిస్తరణకోసం అమెరికా అధ్యక్షుడు జాన్సన్ తన ఉపగ్రహ రాజ్యాలలో మంతలూపుతున్న యిక్కడి హోటల్ మనిలా, భవనాన్ని నేటి రాత్రి మూడువేలమంది విద్యార్థి ప్రదర్శకులు చుట్టివేశారు.

అమెరికా, దక్షిణ వియత్నాం, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణ కొరియా, థాయిలాండ్, ఫిలిప్పీన్ దేశాల అధికారులు ఈ సభలో పాల్గొంటున్నారు భారత కాలమానం ప్రకారం ఉదయం 6.30న ఈ సభ ప్రారంభమైంది. థాయ్‌లాండ్ ప్రధాని తానాత్కాలిక అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్నారు

ఫిలిప్పీన్స్ ప్రభుత్వం వెయ్యిమంది ఉక్కుబోటీలు ధరించి, కైఫిట్ల పుచ్చుకున్న సైనికుల్ని రంగంలోకి దింపింది. వారు ఆ భవనం చుట్టూ రక్షణ వలయంగా నిలబడ్డారు.

ఆయినా, విద్యార్థులు ఆ భవనం మేడ మెట్లపైకి చొచ్చుకువచ్చారు. పోలీసులు వారిని తుపాకి వుడతులతో దాదాపు, ప్రదర్శకులు రాళ్ళతో రప్పలతో వాళ్ళ నెదుర్కొన్నారు.

'జాన్సన్ - ఇంటికి తిరిగిపో' అంటూ ప్రదర్శకులు నినాదాలు చేశారు. "అమెరికా భృత్యుల మంతనాలు". "తుపాకు లెక్కుపెట్టి శాంతి సంభాషణలనే కపటి జాన్సన్" అని రాసిన ప్లేకార్డులను విద్యార్థులు వందల సంఖ్యలో ప్రదర్శించారు.

పోలీసు కాల్పులు

హోటల్ మనీలాముందు జాన్సన్ వ్యతిరేక ప్రదర్శనలు చేసిన విద్యార్థి ప్రదర్శకులపై పోలీసులు కాల్పులు జరిపారు. దీని ఫలితంగా ఇద్దరు గాయపడ్డారని, వారిలో ఒకరికి మెడలో తుపాకిగుండు దూసుకు పోయిందని ఈ సంఘటనను కండ్లారా చూచినవారు చెప్పుతున్నారు.

గౌరవప్రదమైన పరిష్కారం కావాలట !

జనాంతికంగా జరుగుతున్న ఈ సమావేశంలో వియత్కాంగ్ పక్షానికి గౌరవప్రదమైన రాజీ ప్రతిపాదనలు రూపొందించాలని సైగాన్ ప్రధాని కీ చెప్పినట్లు తెలుస్తున్నది.

దురాక్రమణ నిలిచిపోతే మనమూ మన సైనికదళాలు ఆపివేస్తాం అని. దేశంలోని తిరుగుబాటుదారులందరికీ క్షమాదానం చేయడానికి తన ప్రభుత్వం సిద్ధమేనని కీ చెప్పుతున్నారు.

ఇతడి ప్రసంగం పాఠాన్ని సైగాన్ ప్రభుత్వ అధికారులు యీ హూటే పత్రికలకు విడుదలచేశారు.

కమ్యూనిస్టు జీవితవిధానాన్ని ఎందుకోసే వారంతా ఉత్తర వియత్నాంకు తరలిపోవాలి. దక్షిణవియత్నాంలో వాళ్ళకు తావు లేదు. అన్ని పోరాటాల్లో వాళ్ళు ఓడిపోయి మాప్రభుత్వాన్నికి లొంగిపోతున్నారు. అని కీ గొప్పలు చెప్పుకున్నారు.

ఏదోవిధంగా శాంతిఅంటే చేముజుప్పుకోబోము. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలనే లక్ష్యాల కోసంమేమూ, మా మిత్రులు ఆశేషత్యాగాలు చేస్తున్నాము. వారి ఆశయాల్ని గాలికివదలి, మా ప్రభుత్వాన్ని కాదని శాంతి సాధించడం సుందరము, అని కీ జాన్సన్‌ను బెదిరించారు. పోరాటరంగంలో విజయాలు సాధిస్తూనే శాంతి కృషి సాగించాలి అని ఆతడు చెప్పాడు.

'ఇది యుద్ధ సమావేశం కాదు; శాంతి కోసం జరిగే సభ' అని యీ సభను ఏర్పాటు చేసిన ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు మార్కోస్ చెప్పాడు.

'కీ' కి స్వాగతం

సభ ప్రారంభంలో సైగాన్ అధ్యక్షుడు ఖియూ, ప్రధాని కీ సభాభవనంలోకి ప్రవేశించగానే జాన్సనూ. మిగతా రాజ్యాలవారూ లేచి చప్పట్లు చరుస్తూ స్వాగతం పలికారు.

మలేషియాలో అమెరికా వ్యతిరేక ప్రదర్శనకు సన్నాహాలు

కౌలాలంపూర్, అక్టోబరు 24

వచ్చే ఆదివారంనాడు మలేషియా రాజధాని నగరమైన కౌలాలంపూర్‌కు అమెరికా అధ్యక్షుడు జాన్సన్ వస్తున్న సందర్భంగా దేశవ్యాప్తంగా అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు జరిపేందుకు లేబర్ పార్టీ సన్నాహాలు చేస్తున్నది.

లేబర్ పార్టీ అధ్యక్షులు పార్లమెంటులో ప్రతిపక్ష నాయకులు జన డాక్టర్ తాన్ చీ - ఖూన్ నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, 'వియత్నాంలో అమెరికా దౌర్జన్యాన్ని నిశితంగా ఖండిస్తూ ప్రదర్శనలు చేయవలసిందిగా 2 లక్షల మంది పార్టీ కార్యకర్తలకు ఆదేశాలిండ చేశామని అన్నారు.

జాన్సన్‌మలేసియా పర్యటనను నిరసిస్తూ పెద్దఎత్తున ప్రదర్శనలు జరపటం ద్వారా వియత్నాంలోని అమాయక ప్రజలపై బాంబులు వేస్తూ, మూకుమ్మడి హత్యాకాండకు దిగిన అమెరికా దుర్మార్గతను తీవ్రంగా ఖండించి నిరసన తెల్పాలని లేబర్‌పార్టీ విజ్ఞప్తి చేసింది.

ఈ నిరసన ప్రదర్శనలలో పాల్గొనవలసిందిగా కార్మికసంఘాలకు, విద్యార్థిసంఘాలకు, ఇతర ప్రజాసంఘాలకు కూడా లేబర్ పార్టీ విజ్ఞప్తి చేసింది.

ప్రభుత్వ దాడి

మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లో అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌కు స్వాగతం చెప్పడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. జాన్సన్ ఆదివారం ఇక్కడకు వచ్చి ఒక రోజు పాటు వుంటారు. ఈ స్వాగతం పదిలక్షల డాలర్ల విలువ చేసేదని అధికారులు చెప్పారు. ఈ సందర్భంలో జాన్సన్‌కు వ్యతిరేక ప్రదర్శనలేవీ జరగకుండా నిర్బంధించడం కోసమని ప్రభుత్వం గత రాత్రి లేబర్ పార్టీ కార్యాలయంపై తన పోలీసులతోదాడి జరిపించింది.

పోలీసులు ఈ కార్యాలయంపై దాడి జేసి. "యుద్ధనేరస్తుడా! జాన్సన్ వెనుదిరిగిపో" అన్న నినాదాలు రాసివున్న అనేక బ్యానర్లనూ, వియత్నాంలో అమెరికా దురాక్రమణను ఖండించే వేలాది కరపత్రాలను స్వాధీనం చేసుకొని ఇద్దరు పార్టీ నాయకులను అరెస్టు చేశారు.

మీ విషయంలో గత కొన్ని మాసాలుగా లేబర్ పార్టీ అనేకమార్లు అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు కొనసాగిస్తున్న విషయం పాఠకులకు విదితమే.

ఇటీవల ప్రదర్శనలు కౌలాలంపూర్‌లోని అమెరికా సమాచార కార్యాలయంపైన రెండు సార్లు, సైగాన్‌లోని కార్యాలయంపైన ఒకమారు దాడిచేసిన విషయం పాఠకులకు విదితమే.

ఢిల్లీలో నాజర్ కార్యక్రమాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 24

ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాజర్ రేపటినుండి రెండురోజులపాటు ఢిల్లీలో అనేక కార్యక్రమాలలో అధికారహోదాలో పాల్గొంటారు.

ఉభయదేశాల ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, అధ్యక్షులు నాజర్ రేపు సాయంత్రం ఒకసారి ఎల్లుండి మరోసారి సంభాషణలు జరుపుతారు.

నాజర్ గౌరవార్థం రేపు మధ్యాహ్నం ప్రధాని శ్రీమతిఇందిరాగాంధీ విందు చేస్తారు.

అధ్యక్షులు నాజర్ అక్టోబరు 27 ఉదయం ఢిల్లీనుండి బయలుదేరి తైరోకు వెళ్తారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్ గౌరవార్థం 26 వ తేదీ రాత్రి అధ్యక్షులు నాజర్ విందు చేస్తారు.

రేపు సాయంత్రం ఢిల్లీలోని ఆఫ్రికా - అరబ్ దేశాల రాయబార కార్యాలయాధికారులు నాజర్‌కు సన్మానం చేస్తారు.

ఎల్లుండి సాయంత్రం ఆఫ్రికా ఆసియా దేశాల సంఘీభావసంస్థభారతీయశాఖ నాజర్‌ను గౌరవించి సన్మానం జరుపుతుంది. అదేరోజు అంతకుముందు ఎర్రకోటలో నాజర్‌కు పౌర సన్మానం జరుగుతుంది.

ఐక్య అరబ్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రి రియాద్, యితర ప్రతినిధివర్గ సభ్యులు రేపు ఆగ్రా వెళ్ళి తాజ్‌మహాలును సందర్శిస్తారు.

వియత్నాంలో తుదివరకూ పోరాడుతారట

మనీలా సభలో జాన్సన్ యుద్ధోన్మాదం

మనీలా, అక్టోబరు 24

వియత్నాంలోని, సైనిక ముఠాను అండగా దురాక్రమణయుద్ధంకొనసాగిస్తున్న అమెరికా, దాని ఉపగ్రహరాజ్యాలు, తమ పోరాటాన్ని కృత నిశ్చయంతో కొనసాగిస్తాయనీ, ఈ మనీలా మహాసభ ప్రపంచానికి విదితం చేయగలదని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నేడిక్కడ చెప్పారు.

జాన్సన్ నేడిక్కడ అమెరికా ఉపగ్రహ రాజ్యాల

గత రెండు సంవత్సరాలుగా
ప్రతినెలా కొంత డబ్బు దాచిపెడుతూ
వచ్చాను. ఇప్పుడు నా వద్ద
రూ. 500-లు వున్నాయి.

నిజంగా? మంచి పనిచేశావు? అయితే ఆ డబ్బుతో ఏమి చేయదలచుకొన్నావు?

ఏమీ అనుకోలేదు. అయితే ఆ డబ్బును ఖర్చు మాత్రం పెట్టదలచుకోలేదు సుమా! అది నా దగ్గిరే వుండాలి.

ఆ డబ్బును ఎందులోనైనా పెట్టుబడి పెట్టకూడదూ?

ఆ విషయంకూడా ఆలోచించాను. అయితే నష్టం వస్తుందేమోనని సందేహిస్తున్నాను.

ఆ భయంలేదు. పెట్టుబడికి ప్రమాదంలేని మార్గం ఒకటి వుంది. యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియానుంచి యూనిట్లు కొనడం మంచిది. ఈ ట్రస్ట్ ద్వారా అనేక కంపెనీలలో పెట్టుబడి పెట్టవచ్చు. ఏమాత్రమూ నష్టంరాదు. అంతేగాక యూనిట్లను నగదుగా మార్చుకోవచ్చు కూడా. డబ్బు అవసరమైనప్పుడు వాటిని తిరిగీ యూనిట్ ట్రస్ట్‌కు విక్రయించవచ్చు.

ఇదేదో బాగున్నట్టువుంది. అయితే మరి యూనిట్ ట్రస్ట్‌ను గురించి ఇన్ని విషయాలు ఎలా తెలుసుకొన్నావ్?



అదేమంత పెద్ద విషయంకాదు. నావద్ద కొన్ని యూనిట్లు వున్నాయి. వీటివల్ల గతసంవత్సరం నాకు 7 శాతం డివిడెండు వచ్చింది. అంతేగాక యూనిట్లనుంచి వచ్చే ఆదాయంలో వెయ్యి రూపాయలవరకు పన్నులేదు. మహిళాలోకాని యూనిట్లలో పెట్టుబడి అత్యుత్తమమైనదని నేను భావిస్తాను.

యూనిట్లు ఏలా కొనాలి

యూనిట్లను మీ పోస్టు ఆఫీసునుంచి కానీ, ప్రముఖ బ్యాంకుల బ్రాంచీలలోకానీ, లేదా అనుమతి పొందిన స్టాకుబ్రోకర్లు, ట్రస్ట్ ఏజెంట్లద్వారాకానీ కొనవచ్చును. క్రయ విక్రయాల ధరలు ట్రస్ట్‌వేత రోజూ పత్రికలలో ప్రకటించబడుతాయి.

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

45, పీర్ నారిమన్ రోడ్, పోర్ట్, బొంబాయి-1
*రిజర్వు బ్యాంకు బిల్డింగ్సు, మద్రాసు-1
*8, కౌన్సిల్ హౌస్ స్ట్రీట్, కలకత్తా-1

DA-66/400

జమ్మలమడుగు ఆకలియాత్ర

(3 వ పేజీ తరువాయి)

నాయకులు శ్రీ బదుకల్లు నదాశివన్ ప్రసంగిస్తూ, ఇలా అన్నారు.

చేనేత ప్రజలు కూడా పనిలేక, తిండిలేక వలసలు పెళ్ళుతున్నారనే విషయం. పత్రికల్లో శ్రీ ఈశ్వరరెడ్డిగారి ప్రకటనచూసి మొదటిసారిగా తెలుసుకున్నాను. 19 ఏండ్లపాలన తర్వాత మీరు ఎర్రజొన్నలకోసం అధికారులదగ్గరకు రాయబారం పెళ్ళుతున్నారంటే. ప్రభుత్వంయొక్క దివాళా కోరుతనంతో పేరే వ్యాధ్యానం చేయవలిలేదు. చేనేత పరిశ్రమ అభివృద్ధికంటూ నాల్గవ ప్రణాళికలో ప్రభుత్వం 40 లక్షల రూపాయలు కేటాయించింది. అందులో 3 భాగాలు పవర్ మగ్గాలకొరకు ఖర్చుపెట్టుతారట. ఇక బ్లాకు మిగిలిందేమిటో దానితో యిక మీరు యేమి అభివృద్ధి చెందుతారో మీరే ఆలోచించండి, ఈ లాంటి దుస్థితిలో మీరేకాదు మీ బీటి ఇతర అనేక దీనవర్గాలు, వృత్తులు అలమటించి పోతున్నారు. ఎందుకిలా జరుగుతున్నది అని మీరొక తూరన్నా ఆలోచించారా?

స్వరాజ్యమొస్తే మన కష్టాలన్నీ తొలగించుకొని సుఖపడగలమని ఏండ్ల తరబడిగా ప్రజానీకం యెదురుచూసి చేసిన స్వాతంత్ర్యం సంపాదించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన అవివేకంవల్ల అధికారంలోకి వచ్చిన కాంగ్రెసు ప్రభుత్వం కోటేశ్వరుల, భూస్వాముల లాభాలకై పాటుపడుచున్నది. దీనికి తోడు ప్రధాని ఇందిరాగాంధి అమెరికా ప్రభుత్వ ఆదేశాలకు తలవంచి, రూపాయి విలువ తగ్గించింది' ఫలితంగా మనం కొనే జీవితావసరవస్తువులన్నింటి ధర పెరిగిపోయింది. ఇక్కడికైనా ఆగకుండా అమెరికావారు విధిస్తున్న విషమ షరతులకన్నింటికి తలవూపుతూ వారి పెట్టుబడికి దోపిడీకి తలుపు తెరచి కూర్చున్నదికాంగ్రెసు ప్రభుత్వాల ఈఎరిదిక్కులకో మనహక్కులను నిలబెట్టుకోవాలన్నా, మనం సంపాదించుకున్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలన్నా, చేతనిండా పని, కడుపునిండా తిండి సాధించుకోవాలన్నా, ఈ ప్రభుత్వంపైన పోరాటం చేయకుండా యెలా వూరుకుండగలం?"

శ్రీ ఈశ్వరరెడ్డి ప్రసంగం

తర్వాత పార్లమెంటు సభ్యులు శ్రీ ఈశ్వరరెడ్డిగారు మాట్లాడుతూ ఇలా అన్నారు.

కాంగ్రెసు ప్రభుత్వం ప్రజలపై చేస్తున్న దాడిని, దోపిడిని, గుర్తించినప్పుడు ఏనాడో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తొలగించి కష్టజీవులే అధికారాన్ని చేబట్టి వుండవలసినది. కాని అందుకు తగినట్టు ప్రజల్లో చైతన్యం, సంఘటితశక్తి, అతివాద పక్షాలమధ్య ఐక్యత లేనందువల్ల యింతకాలం ఈ ప్రభుత్వంపెట్టే బాధల కన్నింటికి ప్రజలు గురికావలసి వచ్చింది. కాని ప్రభుత్వం ప్రజల ఓపికను పరీక్షకు పెట్టడం మానుకోలేదు. దీని పుణ్యమా అంటూ, ప్రజల్లో అన్నితరగతుల వారు, డాక్టర్లు ఇంజనీర్లు మొదలుకొని ఎన్. జి. ఓ. లు. ఉపాధ్యాయులు, రైతులు, కూలీలు. కార్మికులు అందరు నిలబడి, నేడు తిరగబడడం ప్రారంభించారు. మూలకు నెట్టబడిన కుక్కకూడా తిరగబడి మొరగడం ప్రారంభిస్తుంది. మనం దానికంటె అధ్వాన్నమా? చేనేత ప్రజలుకూడా తమ తోడి బీద ప్రజలతో యేకమై పోరాడినప్పుడే, తమ సమస్యలుకూడా పరిష్కరించుకో గలరు. నేడు అంతకంటే మార్గంలేదు."

ప్రదేశ్ యువజనసంఘ అధ్యక్షులు శ్రీ బి. సుబ్బారెడ్డిగారు ప్రసంగిస్తూ, ఇలా అన్నారు.

ఈ సభలో నాయకులు ప్రసంగిస్తున్నప్పుడు ఒక పేద వృద్ధకార్మికుడు తన ప్రక్కనున్నవ్యక్తితో ఇలా అంటూ వుండటం. విన్నాను. ఎవరెన్ని చెప్పినా, ఎవరధికారానికి వచ్చినా, ఇంతేలేరా? మనపరిస్థితి బాగుచేసేవారెవరూ లేరు! అని అంటున్నాడు. దీన్నిబట్టి మన పేద ప్రజానీకం యెంతటి నిరాశతో, నిస్పృహతో తన భవిష్యత్తు వట్ల చూస్తున్నాడో అర్థమవుతుంది. 19సంవత్సరాలు అవిచ్ఛిన్న పరిపాలన తర్వాత కాంగ్రెసు ప్రభుత్వం ఆర్థిక ప్రజానీకాన్ని యెంతటి దైన్య స్థితికి నెట్టిందో స్పష్టమవుతుంది. ప్రజల్ని ఆర్థిక, సాంఘిక, రాజకీయ రంగాల్లోనే కాకుండా ఆత్మిక సంక్షోభానికి కూడా గురిచేసినదేరం కాంగ్రెస్ ప్రభుత్వం వుంటుందని అంగీకరించవలసి వుంది.

ఈ నెల 2 తేదీన మహాత్మాగాంధీ జన్మోత్సవాన్ని జరుపుకున్నాము. గాంధీకి వారసులమని చెప్పుకొనేవారు ఆయన పటాన్ని భగవంతుని ఎటాల సరసన పూచి పూజలు చేశారు. కాని ఆయన ఏ దరిద్రనారాయణుని కొరకు ప్రభుత్వం చేసే ప్రతి చట్టం ప్రతి శాసనం వుపయోగపడాలనిచెప్పారో, ఆదరిద్రనారాయణునికాక, సంపన్నులకు మాత్రమే వుపయోగపడుతున్నది. 19 సంవత్సరముల స్వరాజ్యంలో 15 సంవత్సరముల ప్రణాళికాబద్ధ ఆర్థికవిధానంలో దరిద్రనారాయణుడు ఇంకా రెండుశేర్లు ఎర్రజొన్నలు యెక్కువగా సష్టయి చేయండని ఆర్. డి. ఓ. వద్దకు ఆకలియాత్ర జరపవలసిన దుస్థితిలో వున్నాడు."

కాంగ్రెస్ నాయకులు దేశంలో సోషలిజం తెస్తామని అంటున్నారు. సోషలిజమంటే ప్రతిమనిషికి తినడానికి కావలసిన తిండి, కట్టడానికి కావలసిన బట్ట, ఉండటానికి యిల్లు మాత్రమే కాక, యెంత చదువైనా చదువుకొనే అవకాశం, వైద్యసదుపాయం, ఆత్మిక ఆనందాన్నిచ్చే సౌకర్యం. కాని యీనాడు మన ప్రజలకు మిగిలిన సౌకర్యాలు యెట్లావున్నా కనీసం తమప్రాణాలను నిలబెట్టుకోడానికి తగిన తిండైనా దొరక్కపోవడం సిగ్గుచేటైన విషయం.

లహోర ధాన్యాల ధరల పెరుగుదలకు ప్రధానమైనకారణాలు పెద్దపెద్ద భూస్వాములు దొంగనిల్వ వ్యాపారస్తులు వారికి అధ్వాన్నపు లిచ్చే పెద్ద ఏస్థ్యాయిలు తప్ప మరొకరు కాదు. కాంగ్రెసు ప్రభుత్వం తన వర్గ స్వార్థంతో సమాజంలో కేవలం ఎడుల సంఖ్యలోనో, సూర్ల సంఖ్యలోనో వున్నటువంటి రాబందుల్ని రక్షిస్తూ కోట్లాది ప్రజల జీవితాలను కడగండ్లపాలు చేస్తున్నది. ఈ నాగరిక సమాజంలో ఇటువంటి దారుణ పరిస్థితిని ఇంతకాలం కొనసాగనివ్వటం ఆశ్చర్యకరం.

ఈనాడు ప్రభుత్వ ఉద్యోగస్థుల్లోను, విద్యార్థుల్లోను, తమ హక్కుల సాధనకోసరం కనివిని ఎరుగని ఐక్యత, చైతన్యం. ప్రజల్లో చైతన్యాన్ని కాపీహౌస్ బళ్ళలోను రాపీధర ఎంచితే పేలాని విద్యార్థులు గుంటూరు పట్టణంలో బ్రహ్మాండమైనపద్యహాన్ని సాగించివిజయాన్ని సాధించుకున్నారు. చేనేత వర్గాలను యిదిక అవమానంగావుంటాయి. అందరం సమైక్యంగా పోరాడాలి. అభినన మోరగుడి చేనేత సంఘాధ్యక్షులు. సి. వి. లక్ష్మయ్య ప్రసంగిస్తూ శ్రీ రామయ్య, శ్రీ ఈశ్వరరెడ్డిగార్లు చేనేత ప్రజల సమస్యలపైన కృషిచేస్తున్నందుకు వారిని అభినందించి ఇతర నాయకులను, సభికులను వందన సమర్పణ చేయడంతో సభ ముగిసింది.

పాశ్చాత్య పాశ్చాత్య దేశాల నాటకగోష్ఠి

రాష్ట్రపతి ప్రసంగం

న్యూఢిల్లీ, అక్టోబరు 24

తామంతా ఒకే మానవ కుటుంబానికి చెందినవారమనే భావాన్ని ప్రపంచ ప్రజలలో కలగచెయ్యడానికి తోడ్పడాలని భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ "పాశ్చాత్య, పాశ్చాత్య దేశాల నాటకగోష్ఠి"కి నేడిక్కడ ప్రారంభోత్సవం చేస్తూ విజ్ఞప్తి చేశారు.

ఈ గోష్ఠికి సుమారు 30 దేశాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు.

"మనమంతా మొదట మానవ కుటుంబంలోని సభ్యులమే. తర్వాతనే వివిధ జాతులకు చెందిన వారమయ్యాం" అనే భావాన్ని ప్రజలలో కలగచేయాలని నర్తకులను, నాటకరచయితలను, ప్రొఫెసర్లను రాధాకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ గోష్ఠి వారంరోజులు జరుగుతుంది

వారం రోజులపాటు జరిగే గోష్ఠి, నృత్య, నాటక ప్రదర్శనలు వివిధ దేశాల్లోని కళారూపాలను, సాహిత్యాన్ని పరస్పరం తెలుసుకోడానికి, ఆ విధంగా ప్రపంచ దేశాలమధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందిస్తుందనీ ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

నాటకం ఉన్నత సాంస్కృతిక భావాలను తెలియజేస్తుందనీ, భిన్న దేశాలమధ్య కలమానసిక వైవిధ్యాన్ని తొలగించేందుకు నాటకం తోడ్పడాలనీ ఏజ్ఞానశాస్త్రం సాంకేతిక విజ్ఞానం భిన్నదేశాలను భౌతికంగా సన్నిహిత పరుస్తుందనీ తెలియజేశారు.

భిన్న దేశాల మధ్య, భారతదేశంలోని భిన్న ప్రాంతాల మధ్య వివిధ రంగాల్లో సన్నిహిత సంబంధాలు ఏర్పడాలనీ, అందువల్ల మన సంప్రదాయాల్లో కల వైవిధ్యాన్ని ఆకళింపు చేసుకోగలమనీ చెప్పారు.

తర్వాత ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ యస్. కె. పాటిల్ ప్రస్తుత గోష్ఠి ప్రాధాన్యతను గురించి తెలియజేశారు.

అక్టోబరు 31 న పంజాబ్ కొత్తమంత్రి వర్గ జాబితా ప్రకటన

చండీఘర్, అక్టోబరు, 24

కొత్త పంజాబ్ రాష్ట్ర మంత్రివర్గసభ్యుల జాబితాను అక్టోబరు 31 రాత్రి ప్రకటిస్తానని కొత్తమంత్రివర్గం నవంబరు 1 వ తేదీన పదవీ స్వీకారం చేయగలదని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా ఎన్నికైన శ్రీ గురుముఖ్‌సింగ్ ము సాఫిర్ నేడిక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు.

తన మంత్రివర్గంలో 7 నుండి 9 మంది మంత్రులవరకూవుంటారని ఆయనచెప్పారు. వీరుకాక కొంతమంది స్టేట్ మంత్రులు, ఉపమంత్రులు ఉంటారని ఆయన అన్నారు

చైనా నాయకులు సాధించే దేమిటి?

(2 వ పేజీ తరువాయి)

యువజన సంస్థలోని, ఈ రకం యువకులు సమీకరించడమని మాట నిజమే. మావో సేటుంగ్ లిన్‌పియావో సారధ్యంలో చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ నాయకత్వపు గ్రూపు దూరాలోచనను దూరాలోచనతో మేళవించి, పన్నిన పన్నాగమిది.

ఈ ప్రచారోద్యమ లక్ష్యమేమిటి? ఈ "సాంస్కృతిక విప్లవం" ద్వారా వారు ప్రస్తుతం సాధించ దలచుకొన్నదేమిటి?

1958 నుంచి ముఖ్యంగా మావోసేటుంగ్ చొరవతో, దేశీయ వ్యవహారాలలోను, వైదేశికనీతి విషయంలోను, సైనిక వ్యవహారాలలోను ప్రారంభింపబడిన విధానాలను విమర్శిస్తున్నవారిని అధికార పదవులలోను, పలుకుబడి గల స్థానాలలోను లేకుండా తొలగించడానికి, వారిమీద బురదజల్లే ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ విమర్శ చేస్తున్న వారంతా, 1960 మాస్కో స్టేట్‌మెంటులో పొందుపర్చబడిన, ప్రపంచ కమ్యూనిస్టుపార్టీలో అత్యధిక భాగం అనుసరిస్తున్న సాధారణపంథా ప్రభావానికి లోనైపోయినవారుగా అనుమానించారు. వారిని సోవియట్‌యూనియన్ నాయకత్వాన సోషలిస్టు శిబిరంలోని మెజారిటీ దేశాలు అనుసరిస్తున్న సోషలిస్టు నిర్మాణపంథా ప్రభావానికి పరస్పర సహకారం అనే దాని ప్రభావానికి, లోనైన వారుగా శంకించారు. కనుకనే వారంతా "విప్లవ ప్రతీఘాతుక రివిజనిస్టులు"నీ పెట్టుబడిదారీ విధానాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్నారని నిందా ప్రచారం సాగిస్తున్నారు.

పార్టీ పద్ధతి స్వస్తి

పార్టీ అంతరంగిక విభేదాలను ఐక్యత-విమర్శ-ఐక్యత అనే మామూలు పద్ధతిలో, ఉన్నతప్రాతిపదికపై పార్టీలో దిద్దుబాటు ఉద్యమం నడపడంద్వారా పరిష్కరించుకోవాలన్న సంప్రదాయానికిస్వస్తి చెప్పారు. ఈ రకమైన ప్రచారాన్ని ఇంత పెద్దయెత్తున దాహంగా సాగించవలసినవచ్చిందంటే, తీవ్రప్రతిఘటన సర్వత్రా ఎదురౌతున్నదని తేలిపోతున్నది. ఇది విషయాన్ని 16 అంశాల డాక్యుమెంట్‌లో సైతం మార్మికంగా చెప్పారు. ఈ సాంస్కృతిక విప్లవోద్యమం ప్రారంభం కాకపూర్వమే, ఈ విభేదాలు పార్టీలోని ఉన్నతస్థాయిలో సైతం అనేక బద్దలవటం దారి తీశాయి.

తూర్పు జర్మనీ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీకి పొలిట్‌బ్యూరో తరపున గుంటర్ మిట్టాగ్ సమర్పించిన నివేదికలో ఈ క్రింది విషయాలు కూడా వెల్లడించబడినవి:

వైదేశిక, దేశీయ విధానాల విషయంలో చేశాం తిన్న గట్టి ఎదురుదెబ్బల ఫలితంగా చైనాప్రజలలో గాఢమైన అసంతృప్తి ఏర్పడింది. పార్టీలో కేంద్రనాయకత్వ స్థానంవరకు విభేదాలు ఏర్పడడానికి ఇవి దారితీసింది.

"పెరుగుతున్న ఈ ప్రాతిపాల్యాన్ని కాలరాదివేయడానికి చైనా నాయకులు 1964, 65 సంవత్సరాలల్లో అనేక చర్యలు అమలు జరిపారు."

మొదట ఈ విభేదాలు సైన్యంలో బయలుదేరాయని ఆయన తెలుపుతున్నారు. మావో సేటుంగ్, లిన్‌పియావో ఇటీవల రూపొందించిన సైనిక విధానాలను, ముఖ్యంగా లిన్ పియావో రూపొందించిన "ప్రజాయుద్ధ" సిద్ధాంతాన్ని 1965 ప్రారంభంలో జరిగిన సైనిక బలాలలోని రాజకీయ కార్యకర్తల సమావేశంలో తీవ్రంగా విమర్శించారు."

ఈ విమర్శలను బహాటంగా దుయ్యబట్టిన పిమ్మట రక్షణ మంత్రి, పోలిట్‌బ్యూరో సభ్యులు లిన్‌పియావో సారధ్యంలో సైనిక నాయకత్వం సాంస్కృతిక విప్లవాన్ని స్వయంగా ప్రారంభించే పాత్రను స్వీకరించింది. టహోన్, పెంగ్‌లో నాయకత్వాన పున్న పెకింగ్ గ్రూపును దుయ్యబట్టుటా, మొట్టమొదట వ్యాసవరంపర విమోచన సైనికపత్రిక"లో వెలువడినసంగతి లోకవిదితం. సాంస్కృతిక విప్లవం ప్రారంభించాలని, పిలుపు యివ్వనదీ ఆ పత్రికే.

మిట్టాగ్ యింకా యిలా వివరించాడు.

"పార్టీ దాన్యులో అనేకులైన, పార్టీ నాయకత్వంలోని వారిపై సైతం, పెద్ద ఎత్తున ప్రతీకార చర్యలు జరుపబడ్డాయి. రాష్ట్రాలలోను, పట్టణాలలోను, యూనివర్సిటీలలోను, సంస్థలలోను డజన్లకొలదీ పార్టీ కమిటీలను రద్దుచేశారు. పార్టీ బాధ్యతలను నిర్వహిస్తున్న అనేక మంది ప్రముఖులను, వార్తాపత్రికల సంపాదకులు ప్రముఖ మేధావులు మొదలైన అనేకమందిని బర్తరఫ్ చేశారు. వారి పేరు ప్రతిష్ఠలను మంటకలిపి నిందా ప్రచారం సాగించారు. ఈ కర్మకాండ అంతా పూర్తిచేసిన పిమ్మటనే, చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ 11వ సమావేశాన్ని ఏర్పాటుచేశారు, ఆ సమావేశంలో అత్యంత తీవ్ర దుందుడుకువాదుల మాట నెగ్గింది. (న్యూస్ డ్యూస్ లాండ్, 1966 సెప్టెంబరు 18.)

ఈ ప్రాథమిక శుద్ధి కార్యక్రమంలో భాగంగానే మొదట పెంగ్-చెన్-లో-పాయిని, తదుపరి పెంగ్‌దెహువాను పొలిట్‌బ్యూరో నుంచి తొలగించారు. పార్టీలో యింకామిగిలి వున్న విమర్శకులను తొలగించడానికి తగిన చామదను ఏర్పాటు చేసుకొనే నిమిత్తమే ప్రస్తుత "సాంస్కృతిక విప్లవం" తలపెట్టబడింది. ఈ "సాంస్కృతిక విప్లవం"ద్వారా చైనాప్రజాపిల్లల్లో విభేదాలను ఏర్పరుచుట జరుగుతుందని" అన్న ప్రశ్నకు సమాధానం చెప్పుకోవాలి.

(సశేషం)

శ్రీ ఈశ్వరరెడ్డిగార్లు చేనేత ప్రజల సమస్యలపైన కృషిచేస్తున్నందుకు వారిని అభినందించి ఇతర నాయకులను, సభికులను వందన సమర్పణ చేయడంతో సభ ముగిసింది.

భారత - బర్మా ఫుట్‌బాల్ చెరియొక గోల్‌తో ఆటు డ్రా

రంగూన్, అక్టోబరు 25

భారతదేశ 'సౌహార్ద' ఫుట్‌బాల్ బృందానికీ, బర్మా ఫుట్‌బాల్ ఫెడరేషన్ జట్టుకు నేడిక్కడ జరిగిన ఆట చెరియొక గోల్‌తో డ్రా అయింది.

బర్మాలో ఈ పోటీ మూడు మ్యాచెస్ జరగడం ఇదే ప్రథమం.

దాదాపు 30 వేలమంది ప్రేక్షకులు ఈ ఆటలను తిలకించారు. అంతకుముందు బర్మాఫుట్‌బాల్ ఫెడరేషన్ అధ్యక్షుడుకల్నల్ క్యాసియన్‌టున్ భారత్ జట్టుకు స్వాగతం యిచ్చారు. భారత రాయబారి ఆర్. డి. కరారి ఆటగాళ్ళతో కరవాలనం చేశారు.

డేవిస్ కప్ ఇంటర్ జోన్ ఫైనల్స్‌కు రామనాథన్ కృష్ణన్

మద్రాసు, అక్టోబరు 24

డేవిస్ కప్ ఇంటర్ జోన్ ఫైనల్స్‌లో జర్మనీపై భారతదేశం చేయవలసిన పోటీలో భారత జట్టుకు రామనాథన్ కృష్ణన్ నాయకుడుగా నియమించ బడ్డారు.

జరన్ జట్టు చాల దిట్టమైన జట్టు అనీ, అందుచేత భారతదేశం గట్టి పోటీని ఎదుర్కోవలసి ఉంటుందనీ రామనాథన్ కృష్ణన్ అన్నారు. అయితే చాలా శ్రమతీసుకొని సాధన చేస్తున్నామనీ అందుచేత విజయం పొందగలమనే ఆశిస్తున్నామనీ అన్నారు.

మన కోర్టులలోనే ఆడటం మనకు ఎప్పుడూ అనుకూలమని అన్నారు.

నవంబరు 12,13,14 తేదీలలో ఢిల్లీలో జరుగనున్న ఈ పోటీ నిమిత్తం రామనాథన్ కృష్ణన్ గురువారం నాడు ఇక్కడ నుండి బయలుదేరుతున్నారు.

జాతీయ ఛాలెంజి ఫుట్‌బాల్ పోటీలు

అంబాలా, అక్టోబరు 24

21 వ జాతీయ ఛాలెంజి ఫుట్‌బాల్ పోటీలు నవంబరు 13 నుండి ఇక్కడ జరుగుతాయి. కలకత్తా, బికనీర్, జయపూర్, ఢిల్లీ, జమ్మూ మీరట్ సర్వీసెస్ జట్లు ఇందులో పాల్గొంటున్నాయి.

ఉత్తర కొరియా కమ్యూనిస్టుపార్టీ

(1 వ పేజీ తరువాయి)

జీంచారు.

"సోషలిస్టు శిబిరం ఈనాడు అపారమైన శక్తిసామర్థ్యాలను కలిగివున్నది. సోషలిస్టు దేశాలు కనుకనన్నిహితంగా సమైక్యమై, తమ శక్తిసామర్థ్యాలను పూర్తిగా వినియోగించగలిగితే, సామ్రాజ్యవాదులు తలపెట్టిన ఏ దురాక్రమణ చర్యనైనా తిప్పిగొట్టగలవని ఘంటాపథంగా చెప్పవచ్చు. అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అన్ని సోషలిస్టు దేశాలు మరింత గట్టిపట్టుదలతో పోరాటం సాగించాలి. ఆగ్నేయాసియాలో సోషలిస్టు శిబిరానికి చెందిన ఈ సరిహద్దు దుర్గాన్ని తమ ఐక్యశక్తితో సోషలిస్టు శిబిరం రక్షించుకోవాలి"

"వియత్నామ్‌లో అమెరికాదురాక్రమణను కొరియన్ ప్రజలు తమపై సాగించబడుతున్న దురాక్రమణ గానే పరిగణిస్తూ, వియత్నామ్ ప్రజలతో భుజం భుజం కలిపి, పోరాడడానికి సంకల్ప సిద్ధులై వున్నారు. మేము ఎల్లప్పుడు వియత్నామ్ ప్రజలను దృఢంగాబలపరుస్తాం. మా అంతర్జాతీయ విద్యుక్త ధర్మానికి ఎల్లవేళలా పూర్తిగా కట్టుబడి వుంటాము. వియత్నామ్ ప్రజలకు క్రియాశీలమైన సహాయాన్ని అందజేస్తుంటాము.

"వియత్నాంనుంచి అమెరికన్ సామ్రాజ్యవాద దురాక్రమణ దారులను మెడపట్టి గెంటివేసేవరకు, తుదివిజయం సాధించేవరకు మా పార్టీ, మా ప్రజలు వియత్నామ్ ప్రజానీకానికి అన్నివిధాల సహాయం చేస్తూనే వుంటారు. వియత్నామ్ ప్రజాతంత్ర రిపబ్లిక్ ప్రభుత్వం కోరినదే తడవుగా వాలంటీర్లను పంపించడానికి మేము సిద్ధంగా వున్నాము.

"ఏదేశీ రాజ్యాల ప్రమేయం లేకుండా వియత్నామ్ సమస్యను వియత్నామ్ ప్రజలే పరిష్కరించుకోవాలి.

"వియత్నామ్ జాతీయ విముక్తికోసం, అమెరికన్ సామ్రాజ్యవాదుల దురాక్రమణకు వ్యతిరేకంగా తమ దేశ స్వాతంత్ర్య, సార్వభౌమాధికారాల రక్షణకోసం, తమ దేశ ఏకీకరణ సాధనకు, తమదేశ ప్రాదేశిక సమగ్రత పరిరక్షణకు వియత్నామ్ ప్రజలు సాగిస్తున్న జాతీయ యుద్ధంలో ప్రపంచ ప్రజల క్రియాశీల సహాయ సహకారాలతో తొలి విజయం సాధించగలరన్న పూర్తి విశ్వాసం కొరియా కార్మికపార్టీ మహాసభకు కలదు" అని ఆ ప్రకటనలో పేర్కొనింది.

కూటముల నిర్మాణంవలన అవాంఛనీయ పోటీలు, స్పర్థలు ప్రపంచంలో ఏర్పడగలవని మైసూరు గవర్నరు శ్రీ గిరి జరాన దినోత్సవ సభలో బెంగుళూరులో అన్నారు.

3 మాంగోస్ జనరల్ పర్పస్ సింథెటిక్ ఎనామెల్

* సామాన్య పనులన్నిటికీ తగినది కూడా.
* వేగంగా గట్టిగాను ఆరిపోతుంది.
* మన్నికైనదిమరియు నున్నటి మెరుగుతో.
* అందమైన ఆకర్షణతో పరిపోతుంది.
* అల్పం తక్కువ.
* గాలిలోను మరియు కర్ర తడిగలదు కూడ తగినది కూడ.
* ప్రేమ కల్గు వస్తువు, ప్రియమైన శేక రోలర్‌తో పూయవచ్చును.

ఎక్కడ రంగు కావలెనో అక్కడ
ఏషియన్ పెయింట్స్

LPE Alyars. A. 34A Tb

తెలుపు ఆయింట్‌మెంట్
బి-టెక్స
తామర, దురద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దెహముమీద గాయములకు వాడినచో అవి తప్పక నయమగును
ప్రొప్రైటర్: సూంగిరాల్ సాస్త్రియార్, విజయవాడ

సమకాల ప్రాధాన్యం గల
సరికొత్త
సోవియట్ గ్రంథాలు

		పేజీలు	రు.
★			
అసియా జాగృతి	—వి. బి. లెనిన్	118	0-70
★			
మార్క్సిస్టు - లెనినిస్టు మూల సూత్రాలు (సోషలిజం - కమ్యూనిజం)	ప్రథమ భాగం	423	1-50
★			
మధ్య ఆసియాలో సోషలిజం	—ఎ. కోవల్యోవ్, యస్. లాష్లియేవ్	124	1-00

పోస్టేజి అదనం — ప్రతులకు:

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజారు, హైద్రాబాద్

ADMARK

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-4. ప్రధాన సంపాదకులు ఏటుకూరు బలరామమూర్తి.